జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 19, డిసెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## కార్పొరేట్‌కు దీటుగా 'బీసీ' సివిల్ సర్వీసెస్ కోచింగ్



- ఉచిత సివిల్ సర్వీసెస్ శిక్షణా కేంద్రం ప్రారంభం
- తొలి విడతగా 110 మందికి శిక్షణ
- ఉచిత భోజన, వసతి సదుపాయం
- త్వరలో అమరావతిలో శాశ్వత బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం
- 5 ఎకరాల్లో 500ల మందికి శిక్షణ ఇచ్చేలా భవన నిర్మాణం
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

6లో

# సీఎం ధర్నా చేస్తారా?.. హవ్వ!

- పార్టీ పిలుపు మేరకు ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి
- నెక్లెస్‌రోడ్ నుంచి రాజభవన్ వరకూ పాదయాత్రగా ర్యాలీలో పాల్గొన్న రేవంత్
- ఖైరతాబాద్ చౌరస్తాలో ట్రాఫిక్ జామ్
- ఎవరిపైనా కేసులు పెట్టని ఖాకీల రాజభక్తి
- ఇతరులనయితే మొదలుపెట్టిన చోటనే అరెస్టులు
- ఖైరతాబాద్ చౌరస్తాలోనే లాఠీచార్జి
- ఈ వెసులుబాటు రేవంత్‌కు ఒక్కరికేనా? అందరికీనా?
- కమిషనర్ వారిపై కేసులు పెట్టరా?
- ప్రభుత్వమే ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తుందా? హవ్వ!
- చట్టం పాలకులకు చుట్టమా?
- రేపు కోర్టు ఆగ్రహిస్తే చర్యలు ఎవవరిపై తీసుకుంటారు?
- రేవంత్ సర్కారుపై సోషల్‌మీడియాపై విమర్శల వర్షం

### కామెంట్



(మార్తి సుబ్రహ్మణ్యం)

ఇటీవల సంధ్యా థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనలో అలా జైలుకు వెళ్లి.. ఇలా వచ్చేసిన హీరో అల్లు అర్జున్ నటించిన 'డీజే' సినిమా చూశారా? అందులో హీరో అల్లు అర్జున్ ఒక డైలాగు వాడతాడు. 'మీరు సభ్యసమాజానికి ఏం సందేశం ఇస్తున్నారు'? అని ప్రశ్నిస్తుంటాడు. ఇప్పుడు సరిగ్గా అలాంటి ప్రశ్ననే ప్రజలు, నెటిజన్లు రేవంత్‌రెడ్డిని..



ట్రాఫిక్ మొత్తం ఆపేసి, ప్రభుత్వంలో ఉన్నవారే ధర్నా చేసి సభ్యసమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నిస్తున్నారు! తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, తన పార్టీ నాయకత్వం పిలుపుమేరకు నిర్వహించిన చలో రాజ్‌భవన్ కార్యక్రమంలో పాల్గొనడమే కాదు. సహచర మంత్రులు, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌తో కలసి ధర్నా కూడా నిర్వహించిన వైనం వివాదానికి కారణమయింది.

అదానీ అవినీతిపై పార్లమెంటు జెపిసి వేయాలంటూ కాంగ్రెస్ చేస్తున్న డిమాండ్‌ను ఎన్డీఏ ప్రభుత్వం పట్టించుకోలేదు. దానితో కోపం వచ్చిన కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ, దీనికి ఖండిస్తూ దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దానితో టీపీసీసీ పిలుపు మేరకు హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి, రాజభవన్ వరకూ నిరసన యాత్ర నిర్వహించి, అక్కడ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. భారీ బ్యానర్‌ను పట్టుకుని సీఎం రేవంత్, మంత్రులు ముందుండి నడిచారు. ఇవన్నీ మీడియాలో ప్రజలు చూసిన దృశ్యాలే.

అయినా పోలీసులకు ఇవేమీ కనిపించకపోవడమే విచిత్రం. సహజంగా ఇందిరాపార్క్ వద్ద ఉన్న ధర్నాచౌక్ నుంచి, ఆందోళనకారులు చలో రాజ్‌భవన్‌కు పిలుపు ఇస్తుంటారు. అప్పుడు పోలీసులు ఆందోళనకారులను ఇందిరాపార్కు వద్దే అడ్డుకుని, వాహనాల్లో వేరే పోలీసుస్టేషన్లకు తరలిస్తుంటారు. ఇక ఎవరైనా పొరపాటున రాజ్‌భవన్‌కు వెళ్లకుండా.. ఖైరతాబాద్ చౌరస్తాలో రాజ్‌భవన్ వెళ్లే మార్గాన్ని బారికేడ్లతో మూసేసి, అక్కడ పోలీసులు మోహరించే దృశ్యాలు తరచూ కనిపించేవే. పైగా ముఖ్యమైన ఆందోళన కార్యక్రమాలయితే, ఆయా పార్టీల నాయకులను హౌస్ అరెస్టు చేస్తుంటారు.

ఒక్కోసారి మాటవినని ఆందోళన కారులపై విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి, వాహనాల్లో ఈడ్చుకు వెళ్లే ఘటనలు కోకొల్లలు. అసలు ఏదైనా అంశంపై ఆందోళన కోసం పార్టీలు, ప్రజాసంఘాలు ముందుగానే పోలీసుల అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటాయి. అయితే చలో రాజ్‌భవన్ వంటి ఆందోళనా కార్యక్రమాలకు, పోలీసులు అసలు అనుమతి ఇవ్వరు. అందులో నెక్లెస్ రోడ్ నుంచి రాజ్‌భవన్ వరకూ నిరసన యాత్ర అంటే అసలు అంగీకరించరు. ట్రాఫిక్ సమస్య, వీఐపీల రాకపోకలు, శాంతిభద్రతల సమస్యనే దానికి కారణం.

అయితే విచిత్రంగా ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీనే ఆందోళనకు పిలుపునివ్వడం.. అందులో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనడం.. వారి కోసం పోలీసులు ట్రాఫిక్ నిలిపివేయడం.. ఈ సందర్భంగా చలో రాజ్‌భవన్‌కు వెళ్లిన సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలను పోలీసులు అరెస్టు చేయకపోవడం.. అసలు నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్దనే ర్యాలీని అడ్డుకోకపోవడమే ఆశ్చర్యం.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మధ్యాహ్నం 12-40 నిమిషాలకు అసెంబ్లీ నుంచి నెక్లెస్‌రోడ్‌కు బయలుదేరారు. మళ్లీ తిరిగి 2 గంటలకు అక్కడి నుంచి అసెంబ్లీకి బయలు దేరారు. అంటే ఇన్ని గంటలపాటు ట్రాఫిక్‌లో ఇరుక్కున్న వాహనదారుల పరిస్థితి ఎంత నరకమన్నది ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. దాదాపు మూడున్నర గంటలపాటు జనం ట్రాఫిక్‌లో ఇరుక్కుని, నరకయాతన అనుభవించారన్నమాట.

సహజంగా సీఎం వస్తున్నారంటే ట్రాఫిక్ నిలిపివేస్తారు. మళ్లీ బయలుదేరేముందూ అదే దృశ్యం కనిపిస్తుంటుంది. అందులోనూ ఒకవైపు అసెంబ్లీ

మిగతా.. 2లో



02 దమ్ముంటే ఫార్ములా ఈ-రేస్ అంశంపై చర్చ పెట్టండి



03 త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్లు



04 విజయసాయిరెడ్డి డీఎన్ఏ టెస్ట్ చేయించుకోవాలి



05 వైసీపీ నేతల భూ కబ్జా... పట్టించుకోని అధికారులు!



07 ప్రజల దాహం తీర్చే అమృతధార కురిపిద్దాం

## బీసీ మంత్రి పార్ధసారథి, ఎమ్మెల్యే గౌతు శిరీషకు వేధింపులు

- కమ్మ గ్లోబల్ సమ్మిట్ లో అన్ని పార్టీల కమ్మనేతలు రాలేదా?
- అప్పుడు దాన్ని చంద్రబాబు, లోకేష్ ఎందుకు తప్పు పట్టలేదు?
- మా పార్టీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, టీడీపీ ఎంపీలు గల్లా జయదేవ్, రామ్మోహన్‌నాయుడితో కలిసి తిరిగినా మేం ఏమీ అనలేదే?
- తెలుగుదేశం పార్టీలో కుల దురహంకారం
- మంత్రి, ఎమ్మెల్యేతో క్షమాపణలు చెప్పించడం దారుణం
- ఒక్కొక్కరితో మూడేసిసార్లు క్షమాపణలు చెప్పించడం హేయం
- ప్రభుత్వ పదవుల్లోనూ, తెలుగుదేశం పార్టీలోనూ అదే ధోరణి
- చంద్రబాబు సామాజికవర్గ ఎమ్మెల్యేలకున్న స్వేచ్ఛ బీసీలకు ఉండదా?
- రాజమహేంద్రవరంలో వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్



**రాజమహేంద్రవరం:** తెలుగుదేశం పార్టీలో కుల దురహంకారం, కూటమి పాలనలో జాత్యాహంకార ధోరణి కొనసాగుతోందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతిన్యిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ వెల్లడించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అయినా సరే.. టీడీపీలో బీసీ, ఎస్సీ ఎస్టీలను అణిచి వేస్తున్నారని, చులకనగా చూస్తూ కుల దురహంకారం ప్రదర్శిస్తున్నారని ఆయన తెలిపారు.

నూజివీడులో గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ నేత జోగి రమేష్ పాల్గొంటే.. దానిపై మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గౌతు శిరీషతో క్షమాపణలు చెప్పించడం, ఏలూరు జిల్లా నూజివీడులో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ జరిగితే, పార్టీలకు అతీతంగా వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

అది పూర్తిగా ఒక ప్రైవేటు కార్యక్రమం. ఒక పార్టీ కానీ, ప్రభుత్వం కానీ నిర్వహించింది కాదు. ఆ కార్యక్రమానికి తను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో, మంత్రి పార్థసారథి, గౌతు లచ్చన్న సామాజిక వర్గానికే చెందిన జోగి రమేష్ కూడా హాజరయ్యారు. ఇంకా టీడీపీకే చెందిన ఎమ్మెల్యే గౌతు లచ్చన్న

మిగతా.. 2లో

## ఇదిగో.. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు డీపీఆర్


- మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై కీలక పత్రాలను బయటపెట్టిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- డీపీఆర్‌లు ఉన్నాయని ప్రపంచ బ్యాంకుకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలు బయటపెట్టిన ఎమ్మెల్సీ కవిత
- సెప్టెంబర్ 19న ప్రపంచ బ్యాంకు రుణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు
- ఆ ప్రతిపాదనల్లో డీపీఆర్ ఉందని స్పష్టం చేసిన ప్రభుత్వం
- ఇప్పుడు డీపీఆర్‌లు లేవని ప్రజలకు, చట్టసభలకు తప్పుడు సమాచారం
- మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై సంచలన విషయాలు వెల్లడించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్:** మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు సంబంధించి సంచలన పత్రాలను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బయటపెట్టారు. ప్రభుత్వం దాచిపెడుతున్న కీలక విషయాలను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వెల్లడించారు.




ఈ ప్రాజెక్టుకు డీపీఆర్ సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుకు పంపిన ప్రతిపాదనల్లో ఉన్న విషయాలను ఆధారాలతో సహా బయటపెట్టారు.

మిగతా.. 2లో




## 'యనమల' ఫలకంపై పవన్ పేరు మాయం

- పంచాయతీరాజ్ రోడ్డు ప్రారంభంలో నిర్లక్ష్యం
- మంత్రి పవన్ పేరు లేకుండానే శిలాఫలకం
- పేరు లేకపోవడంపై జనసైనికుల ఆగ్రహం
- యనమల పేరు ముందు..ఎంపి పేరు తర్వాతనా?
- ప్రొటోకాల్ లేని వారికీ స్థానం
- తమ పేర్లు ఎందుకు ముద్రించలేదన్న ప్రశ్నలు
- సోషల్‌మీడియాలో ట్రోల్ అవుతున్న వైనం

(సుబ్బు)

శిలాఫలకంపై పేర్లు రాజకీయ రచ్చకు.. ముష్టియుద్ధాలకు దారితీసిన సందర్భాలు అనేకం. ఇప్పుడు తుని నియోజకవర్గంలోనూ అదే జరిగింది. ముష్టియుద్ధమైతే జరగలేదుగానీ, రాజకీయ రచ్చ కయతే తెరలేచింది. పంచాయతీరాజ్

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 19, డిసెంబర్ 2024

## దమ్ముంటే ఫార్ములా ఈ-రేస్ అంశంపై చర్చ పెట్టండి

- మీడియాకు లీకులెందుకు? సభలో చర్చకు పెట్టండి
- సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నా
- సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగలేఖ

హైదరాబాద్: ఈ- కార్ రేస్‌లో కుంభకోణం జరిగిందని, ఆ కేసులో త్వరలో తనను అరెస్టు చేస్తారంటూ మీడియాకు లీకులు ఇస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే, ఆ అంశంపై శాసనసభలో చర్చ పెట్టాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. ఆ మేరకు ఆయన సీఎంకు బహిరంగ లేఖ రాశారు. బహిరంగలేఖ పూర్తి పాఠమిదీ..

ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో మీ ప్రభుత్వం కొన్ని నెలలుగా గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మీద, ముఖ్యంగా నా మీద అనేక నిరాధార అరోపణలు చేస్తున్నది. ఇదే విషయం మీద ఈ వారం మీ ఆధ్వర్యంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో గంటన్నర సేపు చర్చ కూడా జరిగినట్టు వార్తా కథనాలు వచ్చాయి. ఇదే అంశం మీద కేసులు నమోదు చేస్తామని, గవర్నర్ ఆమోదం వచ్చిందని రకరకాల లీకులు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మీడియాకు ఇస్తున్నారు.

ఈ అంశం మీద నాలుగు గోడల మధ్య చర్చ కన్నా రాష్ట్ర శాసన సభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరిగితే నిజానిజాలు ఏమిటో అందరికీ తెలుస్తాయి. తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా-ఈ రేస్ నిర్వాహకులతో ఒక ఒప్పందం చేసుకున్నది. 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్ని వర్గాల మన్ననలు అందుకున్నది.

ఈ రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల రూపాయల లబ్ది చేకూరింది అని నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసింది. 2024లో మరో దఫా రేస్ జరగవలసి ఉండగా మీ ప్రభుత్వం వచ్చిన వెంటనే దాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం జరిగింది. అప్పటి నుండి రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి, ఇందులో ఏదో జరిగింది అనే అపోహలు సృష్టించే ప్రయత్నం మీ కాంగ్రెస్ ప్రభుత్వం



చేస్తున్నది.

నిజానికి ఫార్ములా-ఈ రేస్ ఒప్పందం అంతా పారదర్శకంగా జరిగింది. రేస్ నిర్వాహకులకు చెల్లింపులు కూడా పారదర్శకంగానే జరిగాయి అని ఇదివరకే నేను వివరంగా చెప్పడం జరిగింది. అయినా మీ ప్రభుత్వం మాత్రం దుష్ప్రచారం మానడం లేదు.

రాష్ట్ర ప్రజలకు నిజాలేమిటో తెలుసుకునే హక్కు ఉన్నది. కనుక మీరు శాసనసభలో ఈ అంశంపై చర్చ పెట్టాలని నేను డిమాండ్ చేస్తున్నాను. అన్ని విషయాలు సవివరంగా రాష్ట్ర ప్రజలకు శాసన సభ వేదికగా చెబుదాం. శాసన సభ సెషన్ జరుగుతున్నది కనుక మీకు అనుకూలమైన రోజే ఈ చర్చను పెట్టండి.

మరోసారి చెబుతున్నాను. ఫార్ములా-ఈ అంశంలో ఎలాంటి అవకతవకలు కానీ, అవినీతి కానీ జరగలేదు. రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి చేసే ఈ రేస్ను కేవలం మీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు బలి చేశారు. దీనిపైన శాసనసభలో సవివరమైన చర్చ జరిగితే నిజానిజా లేమిటో నిగ్గుతేలుతాయి.

## 'యనమల' ఫలకంపై పవన్ పేరు మాయం

(మొదటిపేజీ తరువాయి..)

నిధులతో 8లక్షల రూపాయలతో తొండంగి గ్రామం కృష్ణాలయం వీధిలో, సిసి రోడ్డు ప్రారంభోత్సవానికి అధికారులు సిద్ధం చేశారు. దానిని ఈనెల 16న ప్రారంభించారు. అంతవరకూ బాగానే ఉంది. కానీ ఆ శిలాఫలకంపై సంబంధిత శాఖ మంత్రి పవన్ కల్యాణ్ పేరు లేకపోవడం జనసైనికుల కన్నెర్రకు కారణమయింది.

సహజంగా ఇలాంటి చిన్న చితకా కార్యక్రమాలకు సంబంధిత మంత్రులు హాజరుకారు. ఎంపీలు కూడా రారు. కానీ ఆయా శాఖల మంత్రుల పేర్లు మాత్రం శిలాఫలకంపై ముద్రించడం రివాజు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే, ఎంపి, కౌన్సిలర్, గ్రామ సర్పంచుల పేర్లు కూడా ప్రొటోకాల్ ప్రకారం శిలాఫలకంపై ముద్రిస్తుంటారు. కానీ తునిలో మాత్రం పవన్ కల్యాణ్ పేరు లేకపోవడం, తమ ఎంపి ఉదయ శ్రీనివాస్ పేరు రెండోవరసలో చేర్చి, ఎమ్మెల్సీ అయిన యనమల రామకృష్ణుడు పేరును పైకి చేర్చడంపై జనసైనికులు కారాలుమిరియాలు నూరుతున్నారు.

పంచాయతీరాజ్ శాఖ నిధులతో రోడ్డు నిర్మించినప్పుడు సంబంధిత మంత్రి, తమ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పేరు పక్కనపెట్టడంపై జనసైనికులు కస్సుమంటున్నారు. ప్రొటో కాల్ ప్రకారం ఎమ్మెల్సీ పేరు ముందు ఉంటుందా? ఎంపీ పేరు ముందుంటుందా? అని ప్రశ్నిస్తున్నారు. పైగా ప్రొటోకాల్ లేని మాజీ ట్రస్టుబోర్డు మెంబరు యనమల రాజేష్, కాకినాడ జిల్లా తెలుగుయువత జిల్లా కార్యదర్శి దూలం రామకృష్ణ, తొండంగి మండలం యూత్ అధ్యక్షుడు బంటుపల్లి అన్వేష్ పేర్లు ఏవిధంగా ముద్రిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి ప్రొటోకాల్ లేని టీడీపీ నేతల పేర్లు ముద్రించినప్పుడు, జనసేన నేతల పేర్లు ఎందుకు ముద్రించలేదని మండిపడుతున్నారు. ప్రస్తుతం ఈ శిలాఫలం ఫొటో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

## దేశ ప్రజల కోసమే నిరసన దీక్ష

- అదానీపై జెపిసి వేసి, చట్టపరమైన విచారణ చేపట్టాలి
- రాజ్ భవన్ వద్ద నిరసన దీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్: దేశ సంపదను, ఆర్థిక సంస్థలను మోసగిస్తున్న అదానీపై జెపిసి వేసి చట్టపరమైన విచారణ చేపట్టాలని దేశ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంటులో కోరిన పట్టించుకోకపోవడంతో ఈ దేశ ప్రజల కోసం పిసిసి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ దేశ, రాష్ట్ర సంపదను, వనరులను బిజెపి నాయకత్వానికి దగ్గరగా ఉండే కొద్ది మంది క్రోనీ కాపిటల్స్ కు దోచి పెట్టేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని ఎన్నికల ముందు తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా వివరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ దేశ, రాష్ట్ర సంపద, వనరులు ఇక్కడి ప్రజలకు ఉండాలని పాదయాత్ర సందర్భంగా ప్రతి చోటా తాను మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు.

మోడీ సహకారంతో అదాని ఈ దేశంలో చేస్తున్న దోపిడీ తీరును వివరించేందుకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దేశవ్యాప్తంగా ఈరోజు నిరసన కార్యక్రమం తీసుకుందని తెలిపారు. ప్రజాస్వామ్య దేశాన్ని అదానీ ఏ విధంగా దోపిడీ చేస్తున్నారు, ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంస్థలను ఏ విధంగా మోసగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థలు, హిడెన్ బగ్ లాంటి సంస్థలు బహిర్గతం చేశాయని తెలిపారు. అదానీని, ఆయన కంపెనీలు, వ్యాపారాలను విచారించాలని పార్లమెంట్లో గత కొద్ది రోజులుగా దేశ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అక్కడ స్పందన లేకపోవడంతో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు నేడు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపునిచ్చిందని తెలిపారు.

నిరసన దీక్షలో భాగంగా గవర్నర్కు వినతి పత్రం సమర్పించామని.. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చేపట్టిన కార్యక్రమానికి ఈ దేశ, రాష్ట్ర ప్రజలు పద్ధతి ఇవ్వాలని డిప్యూటీ సీఎం కోరారు.

## ఇదిగో.. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు డీపీఆర్

(మొదటిపేజీ తరువాయి..)

మూసీ ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా డీపీఆర్ లు సిద్ధం కాలేదని మంత్రి శ్రీధర్ బాబు శాసన మండలికి తెలియజేసిన విషయం తెలిసిందే. అయితే, డీపీఆర్ లు ఉన్నాయని నిర్దిష్టమైన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఎమ్మెల్సీ కవిత సభ లోనే చెప్పారు. ఈ మేరకు బుధవారం నాడు శాసన సభ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ కవిత విలేకరుల సమావేశంలో ప్రపంచ బ్యాంకు కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను బహిర్గతం చేశారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై ప్రభుత్వం తప్పుడు సమాధానాలు చెబుతోందని విమర్శించారు. "ప్రపంచ బ్యాంకుకు సెప్టెంబర్ 19న ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ప్రతిపాదనల్లో స్పష్టంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు అని స్పష్టం రాసుంది. కానీ మంత్రి శ్రీధర్ బాబు మాత్రం మూసీ ప్రాజెక్టు కాదు మరుగునీటి శుద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు రుణాన్ని కోరామని తప్పుడు విషయం చెప్పారు. రియల్ ఎస్టేట్, ల్యాండ్ పూలింగ్ చేసి పెద్ద పెద్ద భవంతులు కడుతామని ప్రతిపాదనల్లో స్పష్టంగా పేర్కొంది. డీపీఆర్‌లు ఉన్నాయని ప్రపంచ బ్యాంకుకు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది. కానీ ప్రభుత్వం మాత్రం శాసన మండలిలో డీపీఆర్ లు లేవని చెప్పింది. డీపీఆర్ తయారు కాలేదని డిసెంబరు 17న చెప్పిన ప్రభుత్వం ... డీపీఆర్ ఉందని ప్రపంచ బ్యాంకుకు సెప్టెంబరు 19న తెలియ జేసింది. అంతేకాకుండా, ప్రపంచ బ్యాంకుకు ప్రతిపాదనలు పంపిన తర్వాత అక్టోబరులో డీపీఆర్ తయారీకి కన్సార్షియంను ప్రభుత్వం నియమించింది." అని వెల్లడించారు.

## ఆధ్యాత్మిక నగరిలో అకృత్యాలు

- తిరుపతి పవిత్రతను మంటగలుపుతున్నారు
- తిరుచానూరు సమీపంలో పబ్ తరహా ఈవెంట్ పై చర్యలు తీసుకోవాలి
- మద్యం, మాదకద్రవ్యాల వినియోగం అత్యంత దారుణం
- ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా నిఘా పెంచాలి
- పవిత్ర నగరంలో ఏరులై పారుతున్న మద్యం
- సనాతన ధర్మ ప్రతినిధి పవన్ కళ్యాణ్ దీనిపై స్పందించాలి
- వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం

తిరుపతి: గతంలో ఎన్నడూ లేని విధంగా తిరుపతి పవిత్రతను మంటగలిపేలా కూటమి ప్రభుత్వంలో అకృత్యాలు జరుగుతున్నాయని టిటిడి మాజీ చైర్మన్, వైయస్‌ఆర్ సిపి అధికార ప్రతినిధి భూమక కరుణాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతిలోని క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. తిరుచానూరు సమీపంలో పబ్‌ను తలపించేలా నిర్వహించిన ఈవెంట్‌లో మద్యం, మాదకద్రవ్యాల వినియోగం జరిగిందనే వార్తలు కలిచివేస్తున్నాయని అన్నారు. దేవదేవుడు కొలువైన తిరుపతిలో కూటమి ప్రభుత్వ అసమర్థ పాలన వల్లే ఇటువంటి దుష్ట సంస్కృతికి బీజం పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గొప్ప ఆధ్యాత్మిక చరిత్ర ఉన్న తిరుమల తిరుపతిలో పబ్ తరహా ఈవెంట్ల నిర్వహణ వెనుక అధికారపార్టీ అండదండలు ఉండటం ఆందోళనకరం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నగరంలో మద్యం విచ్చలవిడిగా ప్రవహిస్తోంది. మద్యం దుకాణాలను ఉదయం ఏడుగంటలకు తెరుస్తూ, రాత్రి పది గంటలు దాటిన తరువాత కూడా కొనసాగిస్తున్నారు.

ప్రభుత్వం నిర్ధేశించిన సమయాలను కూడా పాటించకుండా మద్యం దుకాణాలు, రెస్టారెంట్లను నిర్వహిస్తున్నా పోలీసులు,



ఎక్సైజ్ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. చివరికి తిరుపతిలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, అమ్మాయిలతో నృత్యాలు, డీజే పేరుతో పాశ్చాత్యసంగీతాలతో తిరుపతి ఔచిత్యాన్నే ప్రశ్నించేలా ఘటనలు ప్రారంభమయ్యాయి అంటే దానికి కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

సనాతన ధర్మంను కాపాడేందుకు అవతరించిన పీఠాధిపతి పవన్ కళ్యాణ్ ఈ ఘటనపై స్పందించాలి. డిప్యూటీ సీఎం హోదాలో తిరుపతిలో ధర్మానికి జరుగుతున్న విఘాతంపై ఆయన తన దండంను బయటకు తీసి, కారకులపై చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాం. తిరుపతి పవిత్రత కోసం ప్రజలతో కలిసి వైయస్‌ఆర్ సిపి ఉద్యమాన్ని చేపట్టేందుకు సిద్దంగా ఉంది.

## బీసీ మంత్రి పార్ధసారథి, ఎమ్మెల్యే గౌతు శిరీషకు వేధింపులు

(మొదటిపేజీ తరువాయి..)

మనవరాలు గౌతు శిరీష కూడా హాజరయ్యారు.

అయితే కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ నేత పాల్గొనడాన్ని టీడీపీ పెద్దలు సహించలేకపోయారు. దీనిపై మంత్రి పార్ధసారథి, ఎమ్మెల్యే గౌతు శిరీషను తప్పు పడుతూ, వివరణ కోరడమే కాకుండా, వారితో క్షమాపణలు చెప్పించారు. అంతే కాకుండా వారిపై పార్టీ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేయించారు. దీనిపై ఎమ్మెల్యే గౌతు శిరీష తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కచ్చితంగా కుల దురహంకారమే. టీడీపీలో తొలి నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు గుర్తింపు, ప్రాధాన్యం లేదు. ప్రైవేటు కార్యక్రమాల్లో పార్టీలకతీతంగా పాల్గొనడం సహజం. అయినా దాన్ని టీడీపీ పెద్దలు తప్పు పట్టడం అత్యంత హేయం. నిజానికి ఈ విషయంలో వారికో న్యాయం.. పార్టీ నాయకులకో న్యాయం అన్నట్లుగా ఆ పార్టీ పెద్దలు వ్యవహరిస్తున్నారు.

ఇటీవల హైదరాబాద్‌లో కమ్మ గ్లోబల్ సమ్మిట్ జరిగింది. అందులో పార్టీలకు అతీతంగా ఆ సామాజికవర్గానికి చెందిన నాయకులు పాల్గొన్నారు. మరి అప్పుడు దాన్ని చంద్రబాబు, లోకేష్ ఎందుకు తప్పు పట్టలేదు? అంతెందుకు మేము అధికారంలో ఉన్నప్పుడు మా పార్టీ ఎంపీ లావు శ్రీకష్ణదేవ రాయలు, టీడీపీ ఎంపీలు గల్లా జయదేవ్, రామ్మోహన్ నాయుడితో కలిసి తిరిగేవారు. అయినా ఏనాడూ మేం అభ్యంతరం చెప్పలేదు. తప్పు పట్టలేదు.

కూటమి పాలనలో బీసీలను అణగదొక్కే విధానం పదవుల పంపకాల్లోనూ కనిపిస్తోంది. రాజమహేంద్రవరంలో సీనియర్ నాయకులు ఎర్రా వేణు, వాసిరెడ్డి రాంబాబుకు ఏపీ స్టేట్ డైరెక్టర్ పోస్టులతో సరిపెట్టారు. రాజానగరం మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్‌కి కేబినెట్ హోదా కల్పించారు. బీసీలను మాత్రం డైరెక్టర్లుగా నియమించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విచిత్రంగా మా రాజమహేంద్రవరంలో హోమియో మందుల షాపు, లిక్కర్ షాపు, మెడికల్ షాపు పక్కపక్కనే ఉంటాయి. గుడిపక్కనే వైన్ షాపును కూడా ఇక్కడే చూడొచ్చు. ఇదేనా ఎన్డీఏ ప్రభుత్వం కాపాడే సనాతన ధర్మం? డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాన్ సొంత నియోజకవర్గం పిఠాపురంలో స్లాటర్ హౌస్ లో.. రోజుకు 200-300 ఆవుల్ని అక్రమంగా నరికేస్తుంటే ఆయన ఏం చేస్తున్నట్టు? ఇదే హిందూ ధర్మ పరిరక్షణ?. ఆ శ్లాటర్ హౌస్ నిర్వాహకుడు కూడా మా ఈవీఎం ఎమ్మెల్యే అనుచరుడే.

కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ఆరు నెలల్లో నగరంలో ఈవీఎం ఎమ్మెల్యే దందాల లిస్ట్ చూస్తే ఎవరైనా నోరెళ్లబెట్టాల్సిందే. కోటి లింగాల ఘాట్ నుంచి 4వ బ్రిడ్జి వరకు 15 ర్యాంపులు పెట్టి రోజుకు 700 నుంచి 800 లారీలతో డ్రెడ్జింగ్ చేసి ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే మామూళ్ల పేరుతో చిన్న లారీకి వెయ్యి, పెద్ద లారీకి రూ. 2 వేలు.. బాట ఛార్జీల పేరుతో మరో చిన్న లారీకి వెయ్యి, పెద్ద లారీకి రూ. 2 వేలు. ఇవి కాకుండా లోడింగ్ ఛార్జీలు, జేసీబీ ఛార్జీలు.. ఇలా అన్ని కలిపి ఒక్కో లారీ మీద ఎమ్మెల్యేకి అందుకుంటున్న మామూళ్లు రూ.8 వేలకు పైనే.. కనీసం 600 లారీలు అనుకున్నా.. ఈవీఎం ఎమ్మెల్యే ఆదాయం రోజుకు రూ. 24 లక్షలకు పైమాటే.

లాలా కొండ దగ్గరున్న రూ.10 కోట్ల విలువైన ఇసుక కొండను బుక్కేశాడు. ఇవి చాలవన్నట్టు ఎక్కడికక్కడ పేకాట క్లబ్బులు నడుతుపుతున్న రింగ్ మాస్టర్ ఇక్కడ ఎమ్మెల్యే. బ్లేడ్ బ్యాచ్‌ను వెంటబెట్టుకుని ఆకు రౌడీలా తిరిగేవాడు ఈవీఎం మహత్యంతో ఎమ్మెల్యే అయ్యాడు. దాని పర్యవసానాలు ఇప్పుడు రాజమండ్రి ప్రజలు అనుభవిస్తున్నారు.

భాస్కర్‌నగర్‌లో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఎన్ని వేల గజాలు కబ్జాలు చేశారో అందరికీ తెలుసు. ఒకటో వార్డులో లాలా చెరువు దగ్గర దొంగ డాక్యుమెంట్లు క్రియేట్ చేసి రూ.12 కోట్ల విలువైన ఆస్తిని స్వాహా చేస్తున్నారు. ఇంకా వైన్ షాప్‌ల నుంచి యథేచ్ఛ వసూళ్లు. నగరంలో 28 షాపులుంటే ఒక్కో షాపు నుంచి రూ. 50 వేలు, 10 బార్‌లుంటే ఒక్కో బార్ నుంచి లక్ష వసూలు చేస్తున్నాడు. మొత్తం నెలకు లిక్కర్ ఆదాయం మరో రూ.24 లక్షలకు పైమాటే.. రాజమండ్రిలో మెడికల్ కాలేజీ కేంద్రంగా అవినీతి భారీ మొత్తంలో జరుగుతోంది.

ఇవన్నీ చాలవన్నట్టు నా మీద గౌతమి సూపర్ బజార్ కుంభకోణం అంటూ బురద జల్లుతున్నాడు. అధికారం వారి చేతుల్లో ఉంది కదా.. దాని వెనుక ఉన్న బాధ్యులను, అధికారుల మీద ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?.

## సీఎం ధర్నా చేస్తారా?.. హవ్వ!

(మొదటిపేజీ తరువాయి..)

నడుస్తోంది. ఇక స్వయంగా సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు నెక్లెస్ రోడ్ నుంచి రాజ్‌భవన్ నడుచుకుంటూ వస్తున్నారంటే, ట్రాఫిక్ ఎంతసేపు స్తంభించి ఉంటుందో ఊహించుకోవచ్చు. ఈ ఎపిసోడ్‌లో అటు పోలీసు సిబ్బంది కూడా ఎంత ఒత్తిళ్లు ఎదుర్కొని ఉంటారో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. అయితే అటునుంచి రాజ్‌భవన్-అసెంబ్లీ రోడ్డును అనుమతించడం కొంత ఊరట.

కానీ ఖైరతాబాద్, సోమాజీగూడ, లక్డీకాపూల్, సికింద్రాబాద్ వైపు వెళ్లాల్సిన వాహనదారులు, ఆటోలు సీఎం పాల్గొన్న ఆందోళనా కార్యక్రమం దెబ్బకు గంటలపాటు ట్రాఫిక్‌లో చిక్కుకుపోవలసిన విషాదం. వీరిలో వృద్ధులు, మహిళలు, గర్భిణుల పరిస్థితి మరీ దారుణం. వారి అవస్థలకు కారణం ఎవరు? ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న వీపీఐలా? వారిని అడ్డుకోని పోలీసులా? అన్నది సోషల్‌మీడియాలో నెటిజన్లు సంధిస్తున్న ప్రశ్నాస్త్రాలు. వీటికి సమాధానం చెప్పేదెవరు?

ప్రభుత్వమే ధర్నాకు కూర్చోవడం కొందరికి నచ్చకపోవచ్చు. కొందరికి కడుపులో నొప్పి ఉండవచ్చు అని సీఎం రేవంత్‌రెడ్డి సెలవిచ్చారు. దేశ ప్రజల కోసమే నిరసన దీక్ష చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవచించారు. రైటే. రేపు బీజేపీ కూడా ఇదే మాదిరిగానే నెక్లెస్‌రోడ్డు నుంచి రాజ్‌భవన్ గేటు వరకూ ర్యాలీ చేసి.. మేం దేశం కోసం- ధర్మం కోసం నిరసన దీక్ష చేస్తున్నామని చెబితే, పోలీసులు వారిని అనుమతిస్తారా? బీఆర్‌ఎస్ కూడా తాము తెలంగాణ ప్రజల కోసమే నిరసన దీక్ష చేస్తున్నామనివాదించవచ్చు. కమ్యూనిస్టు పార్టీలు, మానవహక్కుల సంఘాలు తాము కూడా ప్రపంచ ప్రపంచప్రజల కోసమే నిరసన దీక్ష చేస్తున్నామని చెప్పినా.. రేవంత్-భట్టి భాష్యం ప్రకారం.. వారి వాదనను తప్పుపట్టనవసరం లేదేమో? ఎటొచ్చేండెక్కేది నిబంధనలు, శాంతిభద్రతలే!

అసలు హైదరాబాద్‌లో ఏ ఆందోళన కార్యక్రమం నిర్వహించాలన్నా.. ధర్నా చేయాలన్నా అందుకు ఇందిరాపార్కులోని ధర్నాచౌక్‌ను, కోర్టు ఆదేశాల మేరకు ఎంపిక చేశారు. కేసీఆర్ జమానాలో ఇందిరాపార్కు వద్ద ధర్నాచౌక్‌ను రద్దు చేస్తే, కోర్టు ఆదేశాలతో ప్రభుత్వం మళ్లీ అక్కడే ధర్నాచౌక్‌కు అనుమతి ఇచ్చింది. ప్రభుత్వం కూడా ఆమేరకు ఉత్తర్వులిచ్చింది. మరి కోర్టు ఇచ్చిన ఆదేశాలను స్వయంగా ప్రభుత్వమే ఉల్లంఘించి, చలో రాజ్‌భవన్ పేరుతో నిరసన యాత్ర నిర్వహించడం ద్వారా పాలకులు సమాజానికి ఏం సందేశం పంపిస్తున్నట్లు?

ప్రభుత్వమే నిర్ణయించిన ఇందిరాపార్కు వద్ద ఉన్న ధర్నా చౌక్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించకుండా, రాజ్‌భవన్ వద్ద ధర్నా నిర్వహించిన సీఎం, మంత్రులు, అధికారపార్టీ ఎమ్మెల్యేలనే భవిష్యత్తులో ఆందోళనకారులు ఆదర్శంగా తీసుకుంటే, శాంతిభద్రతలకు పూచీ ఎవరు? ఇందిరాపార్కులో ధర్నా నిర్వహించి, సీఎం, మంత్రులు డెలిగేషన్‌గా వెళ్లి గవన్నర్‌కు వినతిపత్రం ఇవ్వాలన్న ఆలోచన ఎందుకు రాలేదన్నదే ఆశ్చర్యం. బహుశా అదానీపై జెపిసికి రాహుల్ అంతటి పెద్దాయన పోరాడుతుంటే.. ఓ నాలుగైదు గంటలు ప్రజలు ట్రాఫిక్‌లో ఉండి త్యాగం చేయలేరా? అన్న విశాల దృక్పథం కావచ్చు.

రేపు ఏ బీజేపీనో, ఏ బీఆర్‌ఎస్ పార్టీనో, ఏ కమ్యూనిస్టు పార్టీలో.. ఇలాగే నెక్లెస్ రోడ్ నుంచి చలో రాజ్‌భవన్ నిర్వహించి, రాజ్‌భవన్ గేటు ముందు వరకూ వెళ్లి ధర్నా నిర్వహించేందుకు పోలీసులు అనుమతిస్తారా? వారిని అడ్డుకోకుండా, అరెస్టు చేయకుండా.. ఇప్పటిమాదిరిగానే సగౌరంగా, సాదరంగా ట్రాఫిక్ క్లియర్ చేసి, ట్రాఫిక్ ఆపి మరీ వారిని రాజ్‌భవన్ గేటు వద్దకు సాగనంపుతారా? అన్నదే సోషల్‌మీడియాలో పౌరసమాజం సంధిస్తున్న ప్రశ్నలు.

మరి ట్రాఫిక్ స్తంభించడానికి కారణమయి, రాజ్‌భవన్ గేటు వద్ద ధర్నా చేసిన ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులను అరెస్టు చేయకపోగా, ఆ ర్యాలీకి అనుమతి ఇచ్చిన పోలీసుల ధిక్కార చర్యపై, రేపు ఏ పెద్దమనిషయినా కోర్టుకు వెళితే.. బలయ్యేది పోలీసులా? పాలకులా?

సహజంగా అసెంబ్లీ జరుగుతున్నప్పుడు ర్యాలీలపై నిషేధం విధిస్తుంటారు. మరి ఇప్పుడు ఆ నిబంధనలు ఉన్నాయా? వాటి బంధనాలు తెంచేశారా? అన్నదే సందేహం. అంటే ఇకపై పోలీసుబాసులు చెప్పే.. చట్టం అందరికీ సమానమే. చట్టం తన పనితాను చేసుకుపోతుంది. తప్పు చేసిన వారిని విడిచిపెట్టం.. వంటి రొటీన్ పడికట్టు పదాలను, ప్రజలు నమ్మాల్సిన పనిలేదేమోనన్నది బుద్ధిజీవుల ఉవాచ.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 19, డిసెంబర్ 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1 న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న,

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారథ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)

సారథ్యంలో



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 19, డిసెంబర్ 2024

# త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్లు

- హైడ్రా రాక ముందు అనుమతి ఇచ్చిన ఏ కట్టడాలనూ హైడ్రా కూల్చదు
- 5000 పైగా ఫిర్యాదులను హైడ్రా పరిష్కరించింది
- కూల్చివేతలకు సంబంధించి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరణ



**హైదరాబాద్:** హైడ్రాకు సంబంధించి ఇప్పటివరకూ జరిగిన పురోగతి, భవిష్యత్ కార్యాచరణ, చెరువుల పరిరక్షణ, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై హైడ్రా కమిషనర్ ఏఆర్ రంగనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకారంగా.. హైడ్రా రాక ముందు (before July 2024) అనుమతి ఇచ్చిన ఏ కట్టడాలనూ హైడ్రా కూల్చదు.అనుమతి లేకుండా కట్టిన నివాస గృహాలు జూలై 2024కి సిద్ధమై, వాటిలో నివాసం ఉంటే హైడ్రా కూల్చదు. (ఈ వివరాలన్నీగూగుల్ earthలో/ క్షేత్ర స్థాయిలో పరిశీలించి చెక్ చేస్తాం).

అనుమతులు లేకుండా కట్టిన వాణిజ్య, వ్యాపార కట్టడాలను మాత్రం (ఉదాహరణకు N Convention) ఎప్పుడు కట్టినా FTLలో ఉంటే కూల్చడం జరుగుతుంది. గతంలో అనుమతులు ఇచ్చి.. తరువాత వాటిని రద్దు చేస్తే.. ఆ కట్టడాలు అక్రమ కట్టడాలు అవుతాయి. అవి నివాసాలు అయినా సరే.. జులై తరువాత నిర్మాణం జరుగుతుంటే వాటిని అక్రమ కట్టడాలుగా పరిగణించి కూల్చడం జరుగుతుంది. (కత్వా చెరువు, మల్లంపేటలో, Ameenpurలో కూల్చివేత లు ఈ కేటగిరీ లోకి వస్తాయి).

పేదలను ముందు పెట్టి.. వెనుకనుండి చక్రం తిప్పుతున్న ల్యాండ్ grabbers చర్యలను హైడ్రా తీవ్రంగా పరిగణిస్తుంది. (ఉదా.. చింతల చెరువు, గాజులరామారం, మాదాపూర్ లోని సున్నం చెరువులో కూల్చివేతలు ఈ కేటగిరీలోకి వస్తాయి). కోర్టు ఉత్తర్వులుంటే ఎలాంటి కట్టడాలైనా కూల్చడం జరుగుతుంది. (ఉదా.. నిజాంపేట్ లోని ఎర్రకుంటలో నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్స్ కూల్చివేత).

హైడ్రా ఆవిర్భావం తర్వాత ( జూలై 19 th 2024) అనుమతి ఇచ్చి ఉన్నా, లేకున్నా FTLలో వుంటే కూల్చడం జరుగుతుంది. అనుమతులు ఇచ్చిన అధికారులను కూడా బాధ్యులను చేయటం జరగుతుంది.

FTL పరిధిలో అనుమతి లేకుండా ఉన్న commercial కట్టడాలు (like N convention , Farm houses/ resorts etc) హైడ్రా కూల్చి వేస్తుంది. హైదరాబాద్‌లో చెరువుల FTL మార్కింగ్ ప్రక్రియ ఇప్పటికే హైడ్రా మొదలు పెట్టింది. ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. త్వరలో యీ ప్రక్రియను పూర్తి చేస్తాం.

కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజలు, ఇచ్చే ఫిర్యాదులకు హైడ్రా ప్రాధాన్యత ఇస్తుంది. హైడ్రా కూల్చివేతలు చేసిన తరువాత, ఆ ప్రాంతం ప్రజావసరాల కోసం వినియోగంలోకి వచ్చేలా హైడ్రా ప్రాధాన్యతను యిస్తుంది. 12 చెరువుల్లో కూల్చివేతలు చేపట్టాం.. ఆ చెరువుల పునరుద్ధరణకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించాం. ప్రభుత్వ అనుమతులు ఇచ్చిన వెంటనే పనులు మొదలు పెడతాం. చెరువులు, పార్కులతోపాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇలాంటి సంస్థ దేశంలోనే మొట్ట మొదటిది.

గత 5 నెలల అనుభవాల నుంచి హైడ్రా అనేక అంశాలపై స్పష్టమైన వైఖరితో ముందుకెళ్తోంది. ఏమన్నా లోటు పాట్లు ఉంటే వాటిని సవరించుకొని మరింత దృఢంగా నిబద్ధతతో పని చేస్తోంది. దీర్ఘకాలిక ప్రయోజనాలను, ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

వివిధ సందర్భాలలో కోర్టులు ఇచ్చిన పలు తీర్పులకు లోబడి హైడ్రా ముందుకు వెళ్తోంది. భావితరాల భవిష్యత్ బాగుండాలని, పర్యావరణ హితమైన,మెరుగైన ప్రజా జీవనం కోసం నగర ప్రజలు హైడ్రా కు సహకరిస్తున్నారు. ప్రభుత్వ దిశానిర్దేశం మేరకు హైడ్రా పని చేస్తుంది. హైడ్రాను బలోపేతం చేయడానికి వివిధ చట్టాల కింద ప్రభుత్వం పలు అధికారాలను కట్టబెడుతూ వస్తోంది.

టెక్నాలజీ పరంగా కూడా స్ట్రాంగ్ అవుతున్నాం. గత 5 నెలల్లో హైడ్రా దాదాపు 200 ఎకరాల(చెరువు/ ప్రభుత్వ భూములు/ పార్కు)ను స్వాధీనం చేసుకున్నది. ప్రజలు పెద్ద ఎత్తున హైడ్రా పై నమ్మకం తో ఫిర్యాదులు చేస్తున్నారు. యిలా 5000 పైగా ఫిర్యాదులను హైడ్రా పరిష్కరించింది. ఇంకా పలు ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయి. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత చర్యలు తీసుకుంటున్నాం. ప్రజా ఫిర్యాదులకు పరిష్కారం చూపిం చే దిశగా హైడ్రా పని తీరు వుంటుంది. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. భూ కబ్జాల వెనక ఉన్న పాత్ర దారులు, సూత్ర దారుల మీద చట్ట పరంగా చర్యలు హైడ్రా తీసుకుంటుంది.

# టీఎఫ్‌డీసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దిల్ రాజు



**హైదరాబాద్:** తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత దిల్ రాజు బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఆయనను టీఎఫ్‌డీసీ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈరోజు ఆయన బాధ్యతలు చేపట్టారు. కుటుంబ సభ్యులతో కలిసి ఛాంబర్‌కు వచ్చిన ఆయన పదవీ బాధ్యతలను స్వీకరించారు.

టీఎఫ్‌డీసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ టీఎఫ్‌డీసీకి పూర్వ వైభవం తీసుకురావాలని, అందుకు అందరి సహకారం అవసరమన్నారు. తెలంగాణ సంస్కృతిని ఆధారంగా చేసుకొని సినిమాలు వచ్చేలా చూడాలన్నారు. సినిమా పరిశ్రమ మద్రాస్ నుంచి హైదరాబాద్ వచ్చిన తర్వాత తెలుగు సినిమా పరిశ్రమ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.

ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమా మరెంతో అభివృద్ధి చెందాలని టీఎఫ్‌డీసీ చైర్మన్‌గా తనపై ఎంతో బాధ్యత ఉందని, ప్రభుత్వానికి, చిత్ర పరిశ్రమకు మధ్య వారధిగా పని చేస్తానన్నారు. పరిశ్రమలోని అన్ని విభాగాల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని.. టీఎఫ్‌డీసీ చైర్మన్‌గా అవకాశమిచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డికి దిల్ రాజు కృతజ్ఞతలు తెలిపారు.

# అల్లు అర్జున్ సిగ్గుపడాలి



హీరో అంటే అర్థం తెలుసా

మా నాన్న హీరో అంటాం

ఎందుకంటే నాకు ఏం కావాలో చూసి చూసి చేస్తుంటాడు

నా జీవితం ఎలా ఉంటే ఎక్కడ ఉంటే బావుంటానో అని ఆలోచించి అడుగులు వేయిస్తాడు

నా సంతోషాలు ఏంటో కనుక్కుని వాటిని పూర్తిచేయడానికి కష్టాడుతుంటాడు నిజాయితీగా అందుకే హీరో అంటాం

నిజాయితీ లేకపోతే నాన్నను కూడా హీనంగానే చూస్తాం

ఎక్కడో దొంగతనం చేసి జైల్లో ఉంటే అతడు మా నాన్న అని చెప్పడానికి సిగ్గపడతాం

ఆ దొంగతనం మనకోసమే చేసినా ఒప్పుకోలేం

ఇతరులను మోసం చేసినోడిని హీరో అని ఒప్పుకోలేం

అటువంటిది పుష్ప సినిమా ఒక గంధపు చెక్కల స్మగ్లర్ ని హీరో గా ఒప్పుకోవడానికి మీకు మనసెలా వస్తుంది?

అది తప్పు అని నిలదీసుంటే ఫాన్స్ పుష్ప 2 తీయాలన్న ఆలోచన అసలు వచ్చుండేది కాదు.

సినిమా ప్రభావం సామాన్య ప్రజలపై ఎంత ఉంటుందో మీరు చేసే సపోర్ట్ వల్లే కొన్ని సిక్వెల్స్ వస్తున్నాయి.

అయినా సినిమా కాబట్టి అతను డబ్బుల కోసం నటించాడు. ఒకవేళ నిజంగా స్మగిలింగ్ చేయి హీరో అవుతావు అంటే అతడు ఆ పని చేస్తాడా?

ఆ రోజు థియేటర్ లో తొక్కిసలాటకు కారణం.. అక్కడ ఓ మహిళ చనిపోవడానికి కారణం.. అల్లుఅర్జున్ అని కేసు ఫైల్ అయ్యింది.అక్కడ ఆయనది 25 % తప్పు ఉంది. మిగతా 75 % తప్పు ఆ షో కి వచ్చిన ప్రతిఒక్కరిది

అల్లు అర్జున్ ఏమైనా వింత జీవా? మళ్ళీ చూడలేము అని ప్రాణాలు తీసేంతగా తొక్కుకుంటూ వెళ్ళడానికి? ఆయనేమో దేవుడా దర్శనం చేసుకోకపోతే కోటి జన్మల పాపమ్ చుట్టుకోవడానికి?

డీజే సినిమాలో అతనిది డైలాగ్ ఒకటుంది.

ఈ సమాజానికి ఏం సందేశం ఇవ్వాలని.

ఆయన ఒక్కసారి ఆలోచించే బావుండేది.. పుష్ప చిత్రం ద్వారా అతనేం సందేశం పంపుతున్నాడో?!

ప్రభుత్వం కన్నుగప్పి గంధపు చెట్లను ఎలా నరకాలి అనా?

చెక్ పోస్ట్ లో ఎలా తప్పించుకోవాలనా?

లేక పోలీస్ లను ఎలా ఎదవలను చేయొచ్చనా?

ఇక్కడ నవ్వొచ్చే విషయం ఏంటంటే.. ఈరోజు ఆ చిత్రం లో నటించినవాడికి బంధోబస్తుగా ఎదవలను చేసిన ప్రభుత్వం పోలీసులు ఉండడమే.

ఆ రోజు ఆ రేవతి చనిపోవడానికి కారణం.. ఆ రోజు ఆ షో లో ఉన్న ప్రతిఒక్కరు.

ఆ పసిపిల్లాడి ఆ దీనస్థితికి కారణం మీరు.

ఆ పాప అమ్మ లేకుండా పోవడానికి కారణం మీరు.

ఆ రోజు ఆ షోలో ఉన్న ప్రతిఒక్కరు సిగ్గుపడాలి.

ఇలాంటి అన్యాయానికి సపోర్ట్ చేస్తూ తీసిన చిత్ర దర్శకుడు సిగ్గుపడాలి.

అందులో .నటించిన అల్లు అర్జున్ సైతం సిగ్గుపడాలి.

ఇక మీద ఆలోచించాలి అందరు

# ఢిల్లీలో ఘనంగా కేంద్ర మంత్రి కింజరాపు జన్మదిన వేడుకలు

- తోటి ఎంపీలతో కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్



**ఢిల్లీ:** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడికి ఎంపీ కేశినేని శివనాథ్ తన సహచర తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఎంపీలతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 38వ పుట్టిన రోజు జరుపుకుంటున్న కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు బుధవారం పార్లమెంట్ లోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ ఎంపీలందరూ కలిసి ఘనంగా నిర్వహించారు.

వారంతా రామ్మోహన్ నాయుడుకి పుష్పగుచ్ఛం అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామ్మోహన్ నాయుడు కేక్ కట్ చేసి..తనకి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విమానయాన రంగాన్ని అభివృద్ధి విషయంలో పరుగులు పెట్టిస్తున్నారని ఎంపీ కేశినేని శివనాథ్ కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణ దేవరాయులు, విజయనగరం ఎంపీ కె.అప్పలనాయుడు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, అనంతపురం ఎంపీ లక్ష్మీనారాయణ, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, అమలాపురం ఎంపీ హరీష్ మాథుర్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, హిందూపురం ఎంపీ బీకే పార్థ సారథి, మాజీ రాజ్యసభ ఎంపీ రవీంద్ర కనకమేడల పాల్గొన్నారు.

# అదానీ, ప్రధాని మన దేశ పరువు తీశారు

- అదానీపై కేసీఆర్, బీఆరెస్ వైఖరి ఏమిటో చెప్పాలి.
- మీరు ప్రజల వైపా.. అదానీ వైపా?
- మోదీ, కేసీఆర్ వేర్వేరు కాదు
- చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నెక్లెస్‌రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుంచి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ప్రదర్శనగా రాజ్ భవన్ కు బయలుదేరిన సీఎం.
- ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్ కార్యక్రమం.



**హైదరాబాద్:** 75 ఏళ్లుగా కాంగ్రెస్ ఎంతో కష్టపడి దేశ ప్రతిష్ఠను పెంచింది. అదానీ, ప్రధాని ప్రపంచం ముందు మన దేశ పరువు తీశారు. అమెరికాకు సంబంధించిన సంస్థలకు అదానీ లంచాలు ఇచ్చారని అమెరికా విచారణ సంస్థలు నివేదిక ఇచ్చాయి. దేశ పరువు ప్రతిష్టను మంటకలిపిన అదానీపై విచారణ చేపట్టాలని




రాహుల్ గాంధీ పార్లమెంట్ లో డిమాండ్ చేశారు. లోక్ సభలో రాహుల్ గాంధీ నిలదీసినా ప్రధాని నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు.ఈ అంశంపై మాట్లాడేందుకు ముందుకు రావడం లేదు. అందుకే ఇవాళ దేశ వ్యాప్తంగా రాజ్ భవన్ ముట్టడికి కాంగ్రెస్ పిలుపునించింది..

ఈ నేపథ్యంలో టీపీసీసీ ఆధ్వర్యంలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఏఐసీసీ పిలుపు మేరకు రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నాం. ప్రభుత్వమే ధర్నాకు కూర్చోవడం కొందరికి నచ్చకపోవచ్చు, కొందరికి కడుపులో నొప్పి ఉండొచ్చు. అదానీ పై కేసీఆర్, బీఆరెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. వారి వైఖరి ఏమిటో చెప్పకుండా కాంగ్రెస్ ను అవహేళన చేసే ప్రయత్నం చేస్తున్నారు.

బీజేపీతో బీఆరెస్ చీకటి ఒప్పందంలో భాగంగానే ఆదానీపై వారు స్పందించడం లేదు. అరెస్టుల నుంచి తప్పించుకునేందుకు బీఆరెస్ బీజేపీకి లొంగిపోయింది. అందుకే ఆదానీపై బీఆరెస్ మాట్లాడటంలేదు. పార్లమెంట్ లో బీఆరెస్ విధానం ఏమిటో చెప్పాలి. మీరు ప్రజల వైపా.. అదానీ వైపా.. చెప్పాలి. ఆదా నీపై మాట్లాడితే వీళ్లను జైల్లో పెడతారనే మాట్లాడటం లేదు.

మమ్మల్ని విమర్శించడం కాదు.ఆదానీపై, జేపీసీపై మీ వైఖరేంటో చెప్పండి.మీ ఎంపీలతో లేఖ రాయించండి. మోదీ, కేసీఆర్ వేర్వేరు కాదు.. నాణానికి బొమ్మ, బొరుసులాంటి వారు. బీఆరెస్ జేపీసీపై డిమాండ్ చేస్తే, శాసన సభలో తీర్మానం చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. దేశాన్ని దోచుకున్న ఆదానీపై జేపీసీ వేయడానికి ప్రధాని ఎందుకు సిద్ధంగా లేరు? అదానితో లాలూచీ ఏంది ?జేపీసీ వేయకపోతే అవసరమైతే రాష్ట్రపతి భవన్ వద్ద కూడా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. తన స్నేహితుడిని కాపాడేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారు. కానీ అదానీని కాపాడలేరు.

# శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అరవింద్



**హైదరాబాద్, మహానాడు:** సంధ్య థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్‌ను సినీ నటుడు అల్లు అర్జున్ తండ్రి, నిర్మాత అల్లు అరవింద్ పరామర్శించారు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ రెండు వారాలుగా కిమ్స్ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. శ్రీతేజ్ ఆరోగ్యం విషమంగానే ఉంది కిమ్స్ వైద్యులు చైతన్, విష్ణుతేజ్ నిన్న రాత్రి వెల్లడించారు. ఐసీయూలో వెంటిలెటర్‌పై ఉన్నట్లు చెప్పారు. మెదడుకు ఆక్సిజన్ సరిగ్గా అందడం లేదని, బాలుడిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ట్యూబ్ ద్వారా ఆహారం అందిస్తున్నామన్నారు.

# త్వరలోనే అల్లు అర్జున్ సీఎం అవుతాడు.. కానీ..

- వేణు స్వామి



**హైదరాబాద్:** వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే వేణు స్వామి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎప్పుడూ సినీ సెలబ్రిటీస్ పై వివాదాస్పద జాతకాలు చెప్తూ నిత్యం వార్తల్లో నిలుస్తుంటాడు ఈయన. ఇక సోషల్ మీడియాలో ఈయనకి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. నార్మల్ జనం నుండి మొదలు పెడితే పెద్ద పెద్ద సెలబ్రిటీస్ వరకు ఈయన్ని నమ్మే వారు చాలా మంది ఉన్నారు. ఇప్పటికే చాలా మంది సినీ హీరోయిన్స్ ఆయన దగ్గర కొన్ని పూజలు కూడా చేశారు.

అయితే సమంత, నాగచైతన్య విడాకుల వార్తల దగ్గర నుండి మొదలైన ఈయన ప్రయాణం.. ఇప్పుడు అల్లు అర్జున్ వరకు చేరింది. ఎన్నో వివాదాస్పద జాతకాలు చెప్పిన ఈయన, తాజాగా అల్లు అర్జున్ సంధ్య థియేటర్ ఘటన కారణంగా జైలుకి వెళ్లి వచ్చిన విషయంపై షాకింగ్ కామెంట్స్ చేశారు.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈయన మాట్లాడుతూ.. "ఇప్పటి వరకు జైలుకు వెళ్లిన వాళ్లందరూ ముఖ్యమంత్రులు అయ్యారు. కాబట్టి, అల్లు అర్జున్ కూడా భవిష్యత్తులో కచ్చితంగా సీఎం అవుతాడు. ఇప్పటికే అలా జైలుకు వెళ్లిన జగన్ సీఎం అయ్యారు. తర్వాత చంద్రబాబు నాయుడు కూడా జైలుకు వెళ్లి వచ్చాక సీఎం అయ్యాడు. ఇప్పుడు కూడా అదే విధంగా బన్నీ ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు వేణు స్వామి. ఇప్పుడున్న దానికంటే 100 రెట్లు ఫైర్ తో అల్లు అర్జున్ సీఎం అవుతాడు. కచ్చితంగా ఎప్పుడు అవుతాడు, ఏ రాష్ట్రానికి అవుతాడు అన్నది నేను చెప్పను. మీరే చూడండి" అంటూ సంచలన కామెంట్స్ చేశాడు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 19, డిసెంబర్ 2024


## కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం తెలుగువారికే గర్వకారణం

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** ప్రముఖ అభ్యుదయకవి, సీనియర్ న్యాయవాది పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు రావడం తెలుగువారికి, పల్నాడు, వినుకొండకు గర్వకారణమని చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. నాలుగున్నర దశాబ్దాలుగా శ్రామికజన పక్షపాతి.



అభ్యుదయ రచయితల సంఘంలో వివిధ హోదాల్లో సేవలు అందించడమే కాక ప్రస్తుతం అరసం జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఆయనకు ఇంత కాలానికి సముచిత గౌరవం లభించిందని అన్నారు.

లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం వచ్చిన సందర్భంగా బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వినుకొండ నియోజకవర్గంలోని నూజెండ్ల మండలం చెరువు కొమ్ము పాలెం వాసికి ఇలాంటి గుర్తింపు దక్కడం మరింత సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు.

## 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

- ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస విజ్ఞప్తి

**న్యూఢిల్లీ:** కొత్త జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భీమవరం ప్రధాన కేంద్రంగా పశ్చిమగోదావరి జిల్లా ఏర్పడింది. నా నర్సాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి భీమవరం కూడా ప్రధాన కేంద్రం. భీమవరంలో జిల్లా ఆసుపత్రి లేదు. ప్రస్తుతం 50 పడకల ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయింది. పశ్చిమగోదావరి జిల్లాలో ఎమర్జెన్సీ యాక్సిడెంట్ పేషెంట్ల అవసరాలను తీర్చేందుకు క్రిటికల్ కేర్ బ్లాక్ చాలా అవసరమని కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమల శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ



మంత్రి సత్య కుమార్ ని న్యూఢిల్లీలో కలిసి వినతి పత్రం అందజేశారు.

ఇటీవల కాలంలో ప్రజలు ఎక్కువగా ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహం, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలకు ప్రత్యేక విభాగం అవసరం ఎంతైనా ఉంది. ప్రకాష్ నగర్ సమీపంలోని గొల్లవానితిప్ప రోడ్డులో ప్రస్తుతం కొనసాగుతున్న 100 పడకల కొత్త ఏరియా ఆసుపత్రి – భీమవరం స్థలంలో కొత్త 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను నిర్మించడానికి సరిపోతుంది. ఆ ఆసుపత్రి స్థలంలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణానికి అవసరమైన 30 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రిని కోరారు.

## విజయసాయిరెడ్డి డీఎన్ఏ టెస్ట్ చేయించుకోవాలి

- మదన్ మోహన్ ఆరోపణలు తప్పని తేలే వరకు ఎంపీ సభ్యత్వానికి రాజీనామా చేయాలి
- జగన్ రెడ్డి ఈ ఆరోపణల మీద ఎందుకు విచారణ కోరడం లేదు?
- పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయడంలేదు?
- విజయసాయిరెడ్డిని సస్పెండ్ చేస్తే తన గుట్టు రట్టవుతుందని జగన్ కు భయమా?

**మంగళగిరి, మహానాడు:**

ఎ2 విజయసాయిరెడ్డిపై ప్రజాదర్బార్‌లో మదన్ మోహన్ చేసిన ఫిర్యాదుకు, ఆరోపణలకు వెంటనే పత్రికా ముఖంగా ఆయన సమాధానం చెప్పాలని, డీఎన్ఏ టెస్ట్ కు నిలబడి మదన్ మోహన్ ఆరోపణలు తప్పని తేలే వరకు విజయసాయిరెడ్డి తన పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేయాలని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం రామయ్య విలేకరుల సమావేంలో మాట్లాడారు. విజయసాయిరెడ్డి తనపై వచ్చిన ఆరోపణల మీద వెంటనే స్వచ్ఛందంగా విచారణ కోరాలి. గిరిజన స్త్రీని ప్రలోభపెట్టి రూ.1500 కోట్ల విలువైన దేవాదాయ భూములను కొట్టేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయసాయిరెడ్డి వెంటనే తన పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే... తన భార్యకు అక్రమంగా బిడ్డ పుట్టాడని ఆ బిడ్డకు డీఎన్ఏ టెస్ట్ చేయించాలని మదన్ మోహన్ డిమాండ్ చేస్తుంటే విజయ సాయిరెడ్డి ఎందుకు ఆటెస్ట్ కు నిలబడటంలేదు?

ఒక ఆదివాసీ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేశారని విజయసాయిరెడ్డిపై ఇన్ని ఆరోపణలు వస్తున్నా ఆయన ఎందుకు మౌనం వహిస్తున్నాడు? ఒక రాజ్యసభ నేతపై ఇంత తీవ్ర ఆరోపణలు వస్తే పార్టీకి నష్టం కలుగుతున్నా ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి విజయసాయిరెడ్డి పై ఎందుకు



చర్యలు తీసుకోవడంలేదు? విజయసాయిరెడ్డిని ఎందుకు పార్టీ నుండి సస్పెండ్ చేయడం లేదు? విజయసాయిరెడ్డిని సస్పెండ్ చేస్తే తన గండికోట రహస్యం (తాడేపల్లి ప్యాలెస్ రహస్యం), వివేకా హత్య కేసులో తాడేపల్లి ప్యాలెస్ పాత్ర బయట పెడతాడని జగన్ రెడ్డికి భయమా? చిన్న ఆరోపణ వస్తేనే గతంలో నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన వాస్తవం మూడుసార్లు ఎంపీగా ఉన్న విజయసారెడ్డి గుర్తించాలి. చంద్రబాబుపై అవాకులు చవాకులు మాట్లాడటం విజయసారెడ్డి మానుకోవాలి. విజయసారెడ్డిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు రిజిస్ట్రేసన్ చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలి. గౌరవనీయమైన పదవిలో ఉండి భారతీయ కుటుంబ వ్యవస్థను నిర్ధాక్షణ్యంగా ఛిన్నాభిన్నం చేసి విదేశీయుల ముందు తలదించుకునేలా చేసిన వ్యక్తి ఇతను.

తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు బాధ్యతగల ఎంపీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సత్యశీలతను నిరూపించుకోవాలి. నైతిక విలువలు గల ఎంపీ అయితే తన పదవికి రాజీనామా చేసి విచారణ చేయమని ప్రభుత్వాన్ని కోరాలి. ఈ రెండు పనులు విజయసాయిరెడ్డి ఎందుకు చేయడంలేదు? తేలుకుట్టిన దొంగలా ఎందుకు మౌనం పాటిస్తున్నారు? విజయసారెడ్డి మౌనం వహిస్తున్నారంటే మదన్ మోహన్ చేసిన ఆరోపణలు నిజమేనని అనుకోవాలా? మదన్ మోహన్ డీఎన్ఏ టెస్ట్ ను చేయాలని డిమాండ్ చేస్తుంటే అతన్ని హైదరాబాద్ నుండి కోల్ కత్తాకు బదిలీ చేయించింది వాస్తవం కాదా? దీంతో ప్రజాదర్బార్ కు విచ్చేసిన మదన్ మోహన్ మంత్రి లోకేష్ కు తన గోడు వెళ్లబోసుకున్నారు కదా. గత ప్రభుత్వ హయాలంలో దేవాదాయ శాఖలో అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేసిన తన భార్య విజయసాయి రెడ్డి అండతో రూ. 20 కోట్లకు పైగా అక్రమాస్తులు సంపాదించిందని, కుంచన పల్లిలో రూ. 4 కోట్ల విలువైన విల్లాతో పాటు జగన్ ఇంటి సమీపంలో రూ. 3 కోట్ల విలువైన ఇల్లు, విశాఖ సాగర్ నగర్ లో త్రిబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ తో పాటు ఆమెకు విలాసవంతమైన కార్లు ఉన్నాయని చెప్పారు.

విజయసాయిరెడ్డి తో సంబంధం ఉండటం వలనే ఆమెకు ఇవన్నీ వచ్చాయని మదన్ ఆరోపిస్తుంటే విజయ సారెడ్డి మౌనం వహించడం ఏంటని వర్ల రామయ్య ప్రశ్నించారు. ఇన్ని ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయసాయిరెడ్డి మా అధినేత చంద్రబాబు, టీడీపీ పై విమర్శలు చేయడానికి సిగ్గుండాలి. ముందు తన కంట్లోని దూలాన్ని తీసుకొని తరువాత ఎదుటువారి కంట్లో నలుసుకోసం వెతికితే మంచిదని వర్ల రామయ్య హితవు పలికారు.

## హైమావతి మరణానికి ప్రభుత్వానిదే బాధ్యత

- బేవరేజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్

**హైదరాబాద్:** సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగి తిరుమలాయపాలెం కంప్యూటర్ ఆపరేటర్ హైమావతి మరణం బాధాకరం, గత 9 రోజులుగా జరిగిన సమ్మె లో చురుకుగా పాల్గొని అనారోగ్యానికి గురైన హైమావతి మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. పీసీసీ అధ్యక్షుడు గా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే నెల రోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేస్తామని హనుమకొండలో జరిగిన కార్యక్రమంలో ప్రకటించారు. కానీ ఇంతవరకు పరిష్కారం కాలేదు. దీనితో



తెలంగాణ వ్యాప్తంగా 20000 మంది ఉద్యోగులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణం. విద్యా వ్యవస్థ సంస్కరణ చేస్తామని చెప్పిన విద్యా కమిషన్ కూడా స్పందించలేదు. గుండె పోటుతో మరణించిన హైమావతి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి. సమ్మె పరిష్కారం కోసం చర్చలు జరిపి, ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.


## సకాలంలో పరిశ్రమలు ఏర్పాటుకు కృషి

- సీఎస్ నీరబ్ కుమార్

**అమరావతి, మహానాడు:**

రాష్ట్రంలో ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ అనే డిజిటల్ ప్లాట్ ఫామ్ ద్వారా నిరంతర పర్యవేక్షణతో సకాలంలో పరిశ్రమలు ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేస్తున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఎస్ఐపీసీ ప్రాజెక్టు మానిటరింగ్ మెకానిజమ్ పై అనగా ఎస్ఐపీసీ, ఎస్ఐపీబీ సమావేశాల తర్వాత ఆయా పెట్టుబడుల ప్రతిపాదనల పర్యవేక్షణ అంశాలపై సకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై సీఎస్ సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో కొన్ని శాఖలకు జిల్లా స్థాయి అధికారి లేనందున జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నోడలు అధికారిగా సంబంధిత శాఖల అధికారులు ప్రాజెక్టులను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. వివిధ యూనిట్లు ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడుల ప్రతి పాదనలను కలెక్టర్ల అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహం మరియు ఎగుమతుల కమిటీ (డీఐఈపీసీ) ముందు ఉంచి సకాలంలో ఆయా పరిశ్రమలు, యూనిట్ల ఏర్పాటుకు అనుమతులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు.

పరిశ్రమ ఏర్పాటులో డీపీఆర్ స్థాయి నుండి యూనిట్ గ్రౌండింగ్ అయ్యే వరకూ నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా ఎస్ఐపీసీ ప్రాజెక్టు మానిటరింగ్ మెకానిజమ్ కింద



ఇకపై ప్రత్యేక ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ ద్వారా పర్యవేక్షించాలని సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ చెప్పారు. ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ అనేది ఒక సమర్థవంతమైన డిజిటల్ ప్లాట్‌ఫామ్ అని దీనిద్వారా రాష్ట్రంలో వివిధ విభాగాల ద్వారా ఏర్పాటవుతున్న ప్రాజెక్టులను ట్రాక్ చేయడం ఎక్కడైనా వాటి ఏర్పాటులో అడ్డంకులుంటే వాటిని సకాలంలో గుర్తించి పరిష్కరించేందుకు ఈవిధానం ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

వివిధ ప్రభుత్వ విభాగాలు ప్రాజెక్ట్ స్థితిని నిరంతరం పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించేందుకే గాక జిల్లా పరిశ్రమ కేంద్రాలు ప్రాజెక్ట్ సమాచారం, నవీకరింప చేసేందుకు ఈట్రాకర్ విధానంలో అన్ని విధాలా ఉపయోగపడుతుందని సీఎస్ పేర్కొన్నారు. అంతేగాక ఇన్వెస్టర్లు ప్రాజెక్టుల పురోగతి చెక్ చేయడానికి ఇన్వెస్టర్లు లాగిన్ అయి పరిశీలించు కోవచ్చని తెలిపారు. ప్రాజెక్ట్ ఏర్పాటులో బాటిల్ నెక్స్ గుర్తించి సకాంలో పరిష్కరించేందుకు, ప్రభుత్వాలకు డేటా ఆధారిత సమాచారాలను అందించి ప్రక్రియలను వేగవంతం చేయడంలో ఈ విధానం ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. ప్రతిపాదిత ప్రజెక్టును ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ విధానం ద్వారా ఎప్పటికప్పుడు మానిటర్ చేసి ఎస్ఐపిసి, ఎస్ఐపిబిల ఆమోదం పొందాకు సకాలంలో ఆయా యూనిట్లు ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పరిశ్రమలు,ఇతర శాఖల అధికారులకు స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ఐఅండ్ఐ, ఐటి అండ్ సి, ఫుడ్ ప్రాసెసింగ్, నెడ్ క్యాప్ తదితర 14 విభాగాలకు చెందిన లైన్ డిపార్టు మెంట్లు ఈఇన్వెస్టుమెంట్ ట్రాకర్ విధానాన్ని నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ఎస్ఐపిబి ఆమోదం పొందాక సకాలంలో ఆయా యూనిట్లు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. అంతేగాక వారానికి ఒకసారి దీనిపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.అదే విధంగా జిల్లా స్థాయిలో జిల్లా కలక్టర్లు కూడా ఎప్పటికప్పుడు ఈట్రాకర్ డాష్ బోర్డును మానిటర్ చేయాలని సిఎస్ ఆదేశించారు.

ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఎండి నెడ్ క్యాప్ కెవిఎన్ చక్రధరబాబు, పరిశ్రమల శాఖ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఆ శాఖ జెడి రామలింగేశ్వర రాజు తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి

- పద్మశాలీల నూతన కమిటీతో టీడీపీ ధర్మవరం ఇన్ చార్జి పరిటాల శ్రీరామ్

**ధర్మవరం, మహానాడు:** పద్మశాలీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో నూతనంగా ఎంపికైన పద్మశాలీ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులైన పుత్త రుద్రయ్య, జింక నాగభూషణం తోపాటు పలువురు పద్మశాలి కులస్తులు పరిటాల శ్రీరామ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలోనే పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో పద్మశాలీలు కూటమికి అండగా నిలిచారని... ధర్మవరంలో కూటమి అభ్యర్థి సత్య కుమార్ గెలుపు కోసం పనిచేశారని అన్నారు.

పద్మశాలీలలో ఎక్కువగా చేనేతరంగంపై ఆధారపడి ఉన్నారని వారి సమస్యలను ఇప్పటికే ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. చేనేత వృత్తికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యంగా కార్మికులకు మెరుగైన జీవితం ఉండే విధంగా ధర్మవరంలో చిన్న తరహా పరి శ్రమల గురించి చర్చిస్తున్నట్లు వివరించారు పద్మశాలీలు ఐక్యంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఈ సందర్భంగా శ్రీరామ్ ఆకాంక్షించారు.



చింతలపూడి ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్‌లో సెమీ క్రిస్టమస్‌లో పాల్గొన్న మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు, నక్కా ఆనందబాబు.

## రోడ్డు విస్తరణలోని అవినీతిపై విచారణ జరిపించాలి

- వినతి పత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** ప్రజల నుండి అర్జీలు ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం తన క్యాంపు కార్యాలయంలో స్వీకరించారు. ఈ సందర్భంగా ఏటి అగ్రహారానికి చెందిన ప్రజలు ఎమ్మెల్యేను కలిసి "రోడ్డు విస్తరణ పేరుతో గత వైసీపీ ప్రభుత్వ నాయకులు, మునిసిపల్ అధికారులు" అవినీతికి పాల్పడి ప్రజల నుండి పెద్దఎత్తున డబ్బులు వసూలు చేశారని పలువురు ఆరోపించారు.

దీనికి సాక్షం "మెయిన్ రోడ్డు అష్ట వంకరలు" తిరగటమేనని, రాజకీయ కక్ష సాధింపులో భాగంగా తమ ఇళ్ళకి అవసరం లేకపోయినా మార్కింగ్ వేశారని, అసలు ఈ రోడ్డుకు ఒక వైపు ప్రభుత్వ స్థలం ఉన్నా కూడా డబ్బుల కోసం దానిని వదిలేశారని



పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు. విస్తరణ పేరుతో ఇళ్ళని కూల్చారని ఫిర్యాదు చేశారు. దీనిపై గత వైసీపీ ప్రభుత్వ నాయకులు, మునిసిపల్ అధికారుల అవినీతి మీద సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. పార్టీ నేతలతో పార్టీ సభ్యత్వ నమోదు, అదేవిధంగా స్థానిక ప్రజాసమస్యలపై సమావేశం నిర్వహించారు.



నూజండ్ల మండలం కంభంపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సమాజ సేవ తత్పరులు గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగినేని రాఘవ డిసి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సన్మానించి అభినందనలు తెలియజేస్తున్న వినుకొండ పట్టణంలోని ప్రైవేట్ స్కూల్స్ మరియు కాలేజీల యాజమాన్యం

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 19, డిసెంబర్ 2024

### వాడపల్లి వేంకటేశ్వర స్వామివారిని

## దర్శించుకున్న యనమల

వాడపల్లి, మహానాడు: ఏడు శనివారాల దేవుడిగా ప్రసిద్ధ పొందిన పుణ్యక్షేత్రం వాడపల్లి వేంకటేశ్వర స్వామివారిని మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కేవీ సత్యనారాయణ రెడ్డి, ముదునూరి వెంకటరాజు, కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, కంఠంశెట్టి శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ,ఎపుగంటి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బడ్జెట్‌లో ఏపీకి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

- కేంద్ర ఆర్థిక మంత్రిని కోరిన దినకర్

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ని పార్లమెంట్ లోని వారి కార్యాలయంలో ఏపీ ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ బుధవారం కలిశారు. కేంద్ర బడ్జెట్ 2025 – 26 సంబంధించిన అంశాల కూర్పు పైన వినతి పత్రం సమర్పించారు.

రాబోయే బడ్జెట్‌లో మూలధన వ్యయం కేటాయింపులు 13.50 లక్షల కోట్లు వరకు అవసరం.. రాష్ట్రాల మూలధన వ్యయం దీర్ఘకాలిక వడ్డీలేని రుణాల కోసం 2 నుండి 2.50 లక్షల కోట్ల మధ్య కేటాయింపు ఉండాలని, స్కిల్ సెన్సెస్ కోసం కేంద్ర ప్రాయోజిత పథకం క్రింద ప్రత్యేక కేటాయింపులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్థిక మంత్రిని కోరారు.

పీఎం గతిశక్తి యోజన అమలు కోసం మరో 10 నుండి 15 లక్షల కోట్లతో రాష్ట్రాలకు మరో అవకాశం కల్పించాలని, 'పూర్వోదయ' క్రింద 5 రాష్ట్రాలకు కనీసం 50 వేల కోట్ల



కేటాయింపుతో పీఎం గతిశక్తి యోజన తరహా కేంద్ర, రాష్ట్ర, ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రణాళిక బద్ధంగా కేటాయింపులు అవసరమని తెలిపారు. అమరావతి, పోలవరం కోసం అందించే సహాయం ఇలాగే కొనసాగాలని కోరుతూ ప్రకాశం జిల్లా వెనుకబడిన జిల్లాగా గుర్తించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మిగతా వెనుకబడిన జిల్లాలకు ఏడేళ్ళకు మొత్తం 350 కోట్లు సహాయం చేసిన విధంగా ప్రకాశం జిల్లాకు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఓర్వకల్లు, కోపర్తి పారిశ్రామిక నోడుల కోసం నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసే గ్రీన్, రెన్యువల్ ఎనర్జీ తయారీ పరిశ్రమలతో పాటు, ఇతర వస్తు తయారీ పరిశ్రమలకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సహకాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని, వెనుకబడిన జిల్లాలకు పారిశ్రామిక వాడల కోసం నిధులు కేటాయించాలని, దొనకొండ, నక్కపల్లి, ఏర్పేడు, హిందూపూర్లకు కేటాయింపులు అవసరం ఉందని సీతారామన్ దృష్టికి తీసుకువెళ్ళారు. బడ్జెట్ 2025 – 26 వికసిత భారత్ – స్వర్ణాంధ్ర సాధన దిశగా ఉండాలని దినకర్ ఆకాంక్షించారు.

## సర్కారీ చెక్ కూడా బౌన్స్ అయినట్లే

- తులం బంగారంలేదు, స్కూటీ లేదు,న్యూట్రిషన్ కిట్ లేదు
- ప్రియాంక గాంధీ రోజు ఒక బ్యాగ్ వేసుకోవచ్చు
- రాహుల్ గాంధీ రోజు టీ షర్ట్ వేసుకోవచ్చు
- మాజీ మంత్రి హరీష్ రావు చిట్ చాట్



హైదరాబాద్: సీఎం ప్రకటన చేస్తే అమలు చేయాలి. కానీ రాష్ట్రంలో ఆ పరిస్తితి లేదు. నవంబర్ 30 న 3 లక్షల 13 వేల మంది రైతులకు రెండో సారి రుణ మాఫీ చేసున్నం అన్నాడు. ఇంతవరకు 3 లక్షల 13 మంది రైతులకు 2474 కోట్లు ఇంత వరకు రైతు ఖాతాలో పడలేదు. చెక్ కూడా బౌన్స్ అయినట్లే . 19 నవంబర్ వరంగల్ స్వయం సంఘాల ఖాతాల్లో అమౌంట్ పడలేదు

ఆర్టీసీ కార్మికులకు ఫిబ్రవరిలో PRC బకాయిల చెక్ 281 కోట్ల చెక్ కూడా జమ కాలేదు. అది చివరకు ఆర్టీసీ సంస్థనే మళ్ళీ వారి ఖాతాలో జమ చేశారు. 1 లక్ష కోట్ల వడ్డీలేని రుణాలు ఇస్తాం అని చాలా సార్లు చెప్పారు. కానీ ఇదో పెద్ద బోగస్ అని తేలిపోయింది. 2015 బీఆర్ఎస్ 5 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇచ్చినం. ఇప్పుడు కాంగ్రెస్ ఇదే ఇస్తుంది. 5 లక్షల వరకు మాత్రమే వడ్డీలేని రుణాలు. మిగతా వాటికి వడ్డీ కట్టాల్సిందే. లక్ష కోట్లు అని చెప్పింది అంతా అబద్ధం.

ఆడబిడ్డలకు ఇవ్వాల్సిన ఏ ఒక్కటీ ఇవ్వడం లేదు. తులం బంగారంలేదు,స్కూటీ లేదు,న్యూట్రిషన్ కిట్ లేదు. ఆడబిడ్డలకు ఇవ్వాల్సిన ఏ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయలేదు. అన్ని ఉత్త మాటలే. బతుకమ్మ చీరలు లేవు. రూల్స్ ప్రకారం సభను నడపడం లేదు. నాడు భట్టి,శ్రీధర్ బాబు ప్లకార్డులు పట్టుకోలేదా? ఇవాళ ఇదేం న్యాయం? పార్లమెంట్ లో మాత్రం ప్రియాంక గాంధీ రోజు ఒక బ్యాగ్ వేసుకోవచ్చు,రాహుల్ గాంధీ రోజు టీ షర్ట్ వేసుకోవచ్చు.

## రాజగోపాల్ రెడ్డి మాటలు కాంగ్రెస్ విధానమా?

**- తెలుగుదేశం జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు**



హైదరాబాద్: మాల, మాదిగలకు ఆశ్రమపాఠశాలలను మొట్ట మొదట ప్రారంభించిన నాయకుడు ఎన్‌టిఆర్. పరిపాలన, రాజకీయ రంగాలలో పెను మార్పులు తెచ్చిన మహనీయుడు ఎన్‌టిఆర్. అటువంటి మహోన్నత నాయకుడి స్మృతికి చిహ్నామైన ఎన్‌టిఆర్ ఘాట్‌లో అసెంబ్లీని కట్టాలనే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడటం మంచి సాంప్రదాయం కాదు. కోట్ల మంది అభిమానులు కలిగిన నాయకునిపై రాజగోపాల్ రెడ్డి అలా మాట్లాడటం సరికాదు. గత ప్రభుత్వం ఉన్న సచివాలయాన్ని ఏమైనా చిన్నచిన్న రిపేర్లు చేసే బదులు మొత్తానికి మొత్తం కూల్చివేసి కట్టారు. ప్రజల డబ్బు ఎందుకు వృధా చేస్తారు? రాజగోపాల్ రెడ్డి మాటలు కాంగ్రెస్ విధానమా? లేక రాజగోపాల్ రెడ్డి విధానమా? రెచ్చగొట్టే మాటలు మాట్లాడటం మంచిది కాదు. పోరాటాల గడ్డ నల్లగొండ నుంచి శాసనసభ్యునిగా నందమూరి తారక రామారావుని ప్రజలు ఎన్నుకున్నారు. భూమి కోసం, భుక్తికోసం పోరాడిన నల్లగొండ ప్రజలు ఎన్‌టిఆర్‌కు ఓట్లు వేసి గెలిపించుకున్నారు. ఎన్‌టిఆర్ ఘాట్‌లో శాసనసభ భవనాన్ని నిర్మించాల్సిన పని ఏమి ఉన్నది? రాజగోపాల్ రెడ్డి మాట్లాడిన మాటలకు పరిణామాలు ఏవిధంగా ఉంటాయో ఆయన ఆలోచించుకోవాలి.







# వైసీపీ నేతల భూ కబ్జా... పట్టించుకోని అధికారులు!

- గ్రీవెన్స్‌లో బాధితుల ఫిర్యాదు.. న్యాయం చేయాలంటూ విన్నపం
- వినతులు స్వీకరించిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు


మంగళగిరి, మహానాడు:

ఏలూరు జిల్లా ఏలూరుకు చెందిన గోనుగుంట్ల వెంకటేశ్వర్లు బుధవారం గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేస్తూ... బాపట్ల మండలం, కొండు బొట్లకు చెందిన గల్లా కోటేశ్వరరావు సుభాష్ లిక్కర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను స్థాపించి లిక్కర్ డిస్ట్రిబ్యూషన్ కొరకు తమ నుండి రూ. 30 లక్షలు తీసుకొని మోసం చేశారని.. తిరిగి డబ్బులు అడుగుతుంటే తమపైనే దౌర్జన్యం చేస్తున్నారని.. ఆ డబ్బులు వడ్డీకి తెచ్చి ఇచ్చామని.. వడ్డీలు కట్టుకోలేక కుటుంబం అంతా ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని తమకు అతని నుండి డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని బుధవారం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీబీటీ నాయుడుకి అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

- అన్నమయ్య జిల్లా, వీరబల్లి మండలం కమ్మపల్లెకు చెందిన కొల్లి నాగయ్య విజ్ఞప్తి చేస్తూ.. తాను బతుకు దెరువుకోసం కువైట్‌కు వెళ్లగా తన స్థలాన్ని కబ్జాచేసేందుకు వైసీపీకి చెందిన కొవూరి రెడెయ్య, కొవూరి సుబ్బయ్య, కోవూరి శ్రీనివాసులు యత్నిస్తున్నారని.. దయ చేసి తమ స్థలానికి సర్వే చేసి తమ స్థలం తమకు ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
- అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలం బసినికొండ గ్రామానికి చెందిన రామచంద్ర విజ్ఞప్తి చేస్తూ. తన పేరున గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన స్థలాన్ని వైసీపీ నేతలు కబ్జా చేశారని.. ఈ కబ్జాపై అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడంలేదని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.
- ప్రకాశం జిల్లా, మార్కాపురానికి చెందిన బోయపాటి వెంకట రామయ్య విజ్ఞప్తి చేస్తూ.. పొదిలి మండలం కాటూరి పాలెం గ్రామంలో తన జేజినాయ కొనుగోలు చేసిన పొలం తమ పేరుపై ఎక్కించమంటే వీఆర్వో శ్రీను రూ. 1,20,000 లంచం డిమాండ్ చేశారని.. తాను అంధుడినని తాను అంత డబ్బులు చెల్లించుకోలేనని చెబితే కాటూరి శ్రీను, కాటూరి వెంకటేశ్వర్లు, కాటూరి వెంకట నరసయ్యల వద్ద డబ్బులు తీసుకొని తమ పొలానికి వారికి అక్రమంగా పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారని అతనిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.
- అనంతపురం జిల్లా, పెద్దవడుగూరు మండలం దిమ్మగుడి గ్రామానికి చెందిన శివలక్ష్మి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త రామాంజనేయులు పొలం పనుల నిమిత్తం వెళుతుంటే డి.రాజ్ కుమార్ అనే వ్యక్తి దాడి చేశారని.. అతని నుండి తమ కుటుంబానికి ప్రాణ హాణి ఉందని.. అతను ఆడవారిపట్ల అసభ్యంగా ప్రవర్తించేవారని.. అతని అరాచకాలపై విచారించి చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.
- తాము సాగు చేసుకుంటున్న భూమికి పాస్ పుస్తకాలు ఇవ్వమని అడిగితే వీఆర్వో సురేష్ రూ. 50 వేలు లంచం డిమాండ్ చేశారని.. అతను అడిగిన డబ్బులు ఇవ్వలేదని తమ స్వాధీనంలో ఉండి సాగు చేసుకుంటున్న భూమిని అక్రమంగా జగనన్న ఇళ్ల స్థలాలకు కేటాయించారని.. దాంతో తాము తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.
- అన్నమయ్య జిల్లా, మదనపల్లెకు చెందిన సయ్యద్ బషీర్ బాషా, ఎన్. ప్రసాద్ రెడ్డి, సి. ప్రభావతిలు విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమిని అన్యాయంగా అక్రమించుకున్నారని.. దానిపై కోర్టుకు వెళ్లగా కోర్టు తమకే తీర్పు ఇచ్చిందని.. అయినా మున్సిపల్ కమిషనర్ అక్రమార్కులకు కొమ్ము కాస్తూ తమను పట్టించుకోవడంలేదని వారు గ్రీవెన్స్‌లో నేతల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.











విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పలు విద్యుత్ సమస్యలు వివరించి వాటిని పరిష్కరించి, విద్యుత్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు.



ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు సందర్భంగా కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ జైరామ్ గడ్కరిని మర్యాదపూర్వకంగా రాజమహేంద్రవరం ఎంపీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, అనపర్తి శాసన సభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కలిశారు. అనపర్తి నియోజకవర్గం సంబంధించి పలు రోడ్లను సీఆర్ఐఎఫ్ నిధులతో అభివృద్ధి చేయాలని కోరుతూ వినతిపత్రాలను అందించారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో అనపర్తికి సీఆర్ఐఎఫ్ నిధుల ద్వారా రోడ్లను అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు.



కర్నూలులో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నెకల్ సురేంద్ర రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు హాజరైన సందర్భంలో వైయస్ జగన్‌ను కలిసిన ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్



ఫార్ములా ఈ రేసింగ్ వ్యవహారంపై ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే చర్చను కోరుతూ స్పీకర్‌కు బీఆర్ఎస్ శాసనసభాపక్షం సమర్పించిన వినతి పత్రం



భారత్ గౌరవ్ అవార్డ్ అందుకున్న కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్. అతి చిన్న వయసులో ఎంతోమంది యువతకు ఉపాధిని కల్పించి, తెలుగువారి ఎంపీగా ఐక్యరాజ్య సమితి సభలో మన దేశ ఔన్నత్యాన్ని చాటిన కాకినాడ లోక్ సభ సభ్యులుతంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ (టీ టైం ఉదయ్ శ్రీనివాస్ ) ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామి చేతుల మీదుగా “భారత్ గౌరవ్ అవార్డ్”ను అందుకున్నారు.

6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 19, డిసెంబర్ 2024

# జగన్ బొమ్మ, నవరత్నాల లోగో తొలగించాం!

- హైకోర్టుకు చెప్పిన ప్రభుత్వం
- బాలకోటయ్య పిటీషన్‌పై ప్రభుత్వ వివరణ



**అమరావతి, మహానాడు:** గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన కుల ధ్రువీకరణ పత్రాలపై జగన్మోహన్ రెడ్డి బొమ్మలతోపాటు నవరత్నాల లోగోలను తొలగించామని ప్రభుత్వ న్యాయవాదిహైకోర్టు ద్విసభ్య ధర్మాసనానికి తెలిపారు. మే 2024న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన బొమ్మ తోపాటు, నవరత్నాల లోగోలను ఎస్సీ, ఎస్టీల కుల ధ్రువీకరణ పత్రాలపై ముద్రించాన్ని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు ధర్మాసనం ముందు బుధవారం మరోమారు విచారణకు వచ్చింది. గతంలో హైకోర్టు సాంఘిక సంక్షేమ శాఖతో పాటు పలు ప్రభుత్వ శాఖలకు బొమ్మల ముద్రీకరణపై నోటీసులు కూడా ఇచ్చింది.

ఎస్సీ, ఎస్టీల కుల ధ్రువీకరణ పత్రాలు రాజ్యాంగ పరమైనవని, వీటి ముద్రణ విధానాలపై రాష్ట్రపతి మార్గదర్శకాలు ఉన్నాయని, ధ్రువీకరణ పత్రాలపై రాజకీయ లోగోలు, ఫోటోలు వాడటం రాజ్యాంగ వ్యతిరేక చర్యగా, దళితుల ఆత్మ గౌరవానికి భంగం కలిగించే నిర్ణయంగా పిటీషనర్ తరపున న్యాయవాది పి.వి.జి. ఉమేష్ చంద్ర వాదించారు. ప్రభుత్వం జగన్ బొమ్మ లను, నవరత్నాల లోగోను తొలగించామని, గతంలో ధ్రువీకరణ పత్రాల మంజూరులో పాటించిన విధానాలతోనే కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేస్తున్నామని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టు సిజెకు తెలిపారు. దీంతో కుల ధ్రువీకరణ పత్రాలపై బొమ్మల వివాదం ముగిసింది.

### బాలకోటయ్య హర్షం

కోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ ల కుల ధ్రువీకరణ పత్రాలపై బొమ్మలను తొలగించటం పట్ల బాలకోటయ్య హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు ద్విసభ్య ధర్మాసనంకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయస్థానంలో దళితుల ఆత్మ గౌరవం గెలిచిందని వ్యాఖ్యానించారు. న్యాయవాది ఉమేష్ చంద్రకు అభినందనలు తెలిపారు.

# 'జోగి'కి నాకు ఎటువంటి సంబంధాల్లేవు

- విలేఖర్ల సమావేశంలో ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ



**విజయవాడ, మహానాడు:** సామజిక న్యాయం కోసం పోరాటం చేసిన సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ పార్టీలకు అతీతంగా నూజివీడు నియోజకవర్గంలో గత ఆదివారం జరిగింది. ఆ కార్యక్రమంలో నాతో పాటుగా మంత్రి పార్థసారథి, గౌతు శిరీష ఇంకా కొంత మంది గౌడ సంఘ నాయకులు ఉన్నారు. ఆ కార్యక్రమానికి వైసీపీ నాయకుడు జోగి రమేష్ కూడా వచ్చారు. ఇది అనుకోకుండా జరిగిన కార్యక్రమం. అయిష్టంగా తప్పని పరిస్థితుల్లోన్నే లచ్చన్న విగ్రహ ఆవిష్కరణకు అంతరాయం కలిగించకూడదనే భావనతో ఆ కార్యక్రమంలో చివరివరకు ఉన్నామని విలేఖర్ల సమావేశంలో ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు తెలిపారు. జోగి రమేష్ వస్తున్నారన్న విషయం మాకు తెలియదు. తెలిస్తే ప్రత్యామ్నాయ పరిస్థుతులు చేసుకునేవాళ్లం. ఇది ఉద్దేశపూర్వకంగా జరిగినది కాదు. మాకు జోగి రమేష్‌కి ఎటువంటి సంబంధాలు లేవు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, నారాలోకేష్ నన్ను అక్కున చేర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ(టీడీపీ) నాకు సముచిత స్థానం కల్పించింది. పార్టీ కీ జీవితాంతం రుణపడి ఉంటాను. పార్టీ కి, సమాజం కోసం ఎంత సేవ చేసానో బాబు కి ప్రజలకు తెలుసు. ఎన్నిటికీ పార్టీ కి నష్టం చేకూర్చే పనులు చేయను.

అవగాహన లోపం వల్లన సోషల్ మీడియాలో కొన్ని కథనాలు వచ్చాయి. వాటికీ ఈ విలేఖర్ల సమావేశం ద్వారా వివరణ ఇస్తున్నాను. ఇది ఉద్దేశపూర్వకంగా జరిగినది కాదు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకూండా చూసు కుంటాను. పార్టీ శ్రేణులు అర్థం చేసుకోగలరని ఆయన కోరారు.



# కార్పొరేట్‌కు దీటుగా 'బీసీ' సివిల్ సర్వీసెస్ కోచింగ్

- ఉచిత సివిల్ సర్వీసెస్ శిక్షణా కేంద్రం ప్రారంభం
- తొలి విడతగా 110 మందికి శిక్షణ
- ఉచిత భోజన, వసతి సదుపాయం
- త్వరలో అమరావతిలో శాశ్వత బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం
- 5 ఎకరాల్లో 500ల మందికి శిక్షణ ఇచ్చేలా భవన నిర్మాణం
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**విజయవాడ, మహానాడు:**

కార్పొరేట్ ఐఏఎస్ కోచింగ్ లకు దీటుగా బీసీ యువతకు సివిల్ సర్వీసెస్ శిక్షణ ఇవ్వనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తెలుగుదేశం పార్టీ(టీడీపీ)తోనే వెనుకబడి వర్గాల ప్రజలు రాజ్యాధికారంలో భాగస్వాములయ్యారని అన్నారు. విజయవాడ నగరం గొల్లపూడిలో బుధవారం తాత్కాలిక బీసీ స్టడీ సర్కిల్ భవనంతో పాటు సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్ ను ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, కొలికిపూడి శ్రీనివాస్ తో కలిసి మంత్రి సవిత ప్రారంభించారు.

ముందుగా మహాత్మా బాపూరావుపూలే విగ్రహానికి పూల మాటలు వేసి మంత్రి ప్రసంగించారు. అన్న ఎన్టీఆర్ బీసీల అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ స్థాపించారన్నారు. ఎన్టీఆర్ పుణ్యమాని బీసీలు రాజ్యాధికారంలో భాగస్వాములయ్యార న్నారు. టీడీపీ అందించిన ప్రోత్సాహంతో తన తండ్రి 14 శాఖలకు మంత్రిగా పనిచేశారని మంత్రి గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు బీసీలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారన్నారు.

పాలనలో తమలాంటి వారికి ప్రాధాన్యమిస్తూ, పదవులు కట్టబెట్టారన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగం, ఉపాధి కల్పంచాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీల కోసం రూ.39 వేల కోట్లకుపైగా బడ్జెట్ కేటాయింపులు చేశారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నామన్నారు. దీనిలో భాగంగా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అత్యధిక టీచర్ పోస్టులను బీసీ యువత సాధించాలనే లక్ష్యంతో ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

### అమరావతిలో శాశ్వత బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు

యూపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షల్లోనూ బీసీ యువత ఉత్తీర్ణత సాధించి, అత్యధిక మంది వెనుకబడిన తరగతి వారు ఐఏఎస్ లు కావాలన్నది సీఎం చంద్రబాబు ఆకాంక్షని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ కోచింగ్ ప్రారంభించినట్టు మంత్రి సవిత తెలిపారు. 600 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించి, అర్హత పరీక్ష నిర్వహించగా 110 మంది సివిల్ సర్వీసెస్ కోచింగ్ కు ఎంపికైనట్టు మంత్రి తెలిపారు.

బీసీ-ఏ -17, బీసీ-బీ-24, బీసీ-సీ -2, బీసీ-డీ-18, బీసీ-ఈ-05, ఎస్సీ-20, ఎస్టీ-14, ఈడబ్ల్యూఎస్ కింద 10 మందిని ఎంపిక చేశారు. వారందరికీ రెసిడెన్షియల్ పద్ధతిలో భోజన, ఇతర వసతి సదుపాయాలు అందించనున్నామన్నారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలో శిక్షణా తరగతులు ప్రారంభించామన్నారు. వచ్చే శిక్షణ నాటికి అమరావతి రాజధానిలో ప్రాంతంలో అయిదు ఎకరాల విస్తీర్ణంలో బీసీ స్టడీ సర్కిల్ నిర్మించనున్నట్టు తెలిపారు. 500ల మంది అభ్యర్థులకు శిక్షణిచ్చేలా ఈ భవన నిర్మాణం చేపట్టనున్నామని, రెండేళ్లలో ఈ భవనం అందుబాటులోకి తేనున్నామన్నారు. ఇప్పటికే డీపీఆర్ సిద్ధంచేశామని, సీఎం చంద్రబాబునాయుడు నుంచి అనుమతులు రాగానే నిర్మాణ పనులు చేపడతామని మంత్రి సవిత వెల్లడించారు.

### సీనియర్ ఐఏఎస్‌లతో ప్రత్యేక క్లాసులు

దేశంలోనే ప్రముఖ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ లా ఎక్స్ లెన్స్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో నిష్ణాతులపైన అధ్యాపకులతో బీసీ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్టు మంత్రి సవిత తెలిపారు. కోచింగ్ సెంటర్ లో తరగతి గదిలో పాటు డిజిటిల్ లైబ్రరీ, డిజిటల్ క్లాస్ రూమ్స్, రీడింగ్ రూమ్, డిస్కషన్ రూమ్ కూడా ఏర్పాటు చేశామన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులతో పాటు మెటిరీయల్ కూడా అందుబాటులో ఉంచామన్నారు. తనవంతుగా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మెటీరియల్ అందివ్వనున్నట్టు తెలిపారు.

ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సివిల్ సర్వీసెస్ శిక్షణివ్వడంలో ఎంతో ప్రావీణ్యం సంపాదించారని, ఆయనతో కూడా వారినికో క్లాసులు ఇవ్వనున్నారని తెలిపారు. పలువురు సీనియర్ ఐఏఎస్ లతోనూ శిక్షణలో అభ్యర్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించనున్నామన్నారు.

బీసీ యువత అభ్యున్నతే సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లక్ష్యమని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ శిక్షణ సద్వినియోగం చేసుకుని, ప్రస్తుతం శిక్షణపొందుతున్న వంద మందీ ఐఎఎస్ లు విజయం సాధించాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, దేవేంద్రప్ప, రుద్రకోట సదాశివం, చిలకలపూడి పాపారావు, నందం అబద్ధయ్య, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, డైరెక్టర్ మల్లికార్జున, బీసీ సంఘ నాయకులు కేశన శంకరరావు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంతేరా ఈ జీవితం....

ఈమధ్య..పొద్దున్న తోచినప్పుడు లేచాక, కరచరవాణి లో వున్న ఇష్టదైవానికి దణ్ణం పెట్టుకుని, మిస్డు కాల్స్ వుంటే, వాళ్ళకి ఓ రింగు కొట్టి, కుశలప్రశ్నలు వేసి, ఉభయ కుశలోపరిగా మాట్టాడుకున్నాక, ముఖ్యమైన వాట్సాప్ మెసేజిలు వున్నాయేమో చూసుకుని, అత్యవసరం అనుకున్న వాటికి జవాబులు ఇచ్చి, ప్రతిరోజూ... నాగా పెట్టకుండా, "వచ్చే టప్పుడు పట్టుకు రాలేదు - పోయేటప్పుడు తీసుకుపోయేది లేదు" లాంటి సందేశాత్మక సూక్తి ముక్తావళితో పాటు, శు భోదయ సందేశాలు మాత్రమే పంపించే ఆప్తుల సందేశాలు చూడకుండానే డిలీట్ చేసేసి, ఏ వారం ఏ దేవుడికిష్టమైనదో తెలియజేస్తూ, ఏడువారాల నగల్లాగ, ఆదివారం - సూన్నారాయణ మూర్తి, సోమవారం - సోమేశ్వరుడు లాంటి ఏడుగురు దేవుళ్ళ ఫోటోలూ పంపించి, అందరికీ షేర్ చెయ్యమని ఆదేశించే భక్త మిత్రుల పోస్టులు తీసేశాక, దేశంలో ఎక్కడెక్కడో జరుగుతున్న హింసాత్మక వీడియోలు, అకృత్యాల వివరాలు, మన జాతికి చరిత్రలో జరిగి పోయిన ఎన్నెన్నో అన్యాయాల చిట్టాలు, వేటినీ చూడకుండా - చదవకుండా తప్పించి, గేలరీలో వున్న ట్రాష్ ని ఖాళీ చేసుకుని, శు భ్రపరుచున్నాక, ఉదయ సంధ్యలో ఇంటిముందున్న చెత్తను తుడుచుకుని, కళ్ళాపి చల్లి, అందమైన ముగ్గేసుకున్నంత తృప్తి ఫీలయిపోయి, మంచం దిగడం అలవాటైపోయింది.

ఇదివరకైతే, నిద్రలేవగానే, దేవుడి ఫోటోకి దణ్ణం పెట్టుకుని, వెంఠనే దినచర్యలకి ఉపక్రమించే అలవాటుండేది. వేడి వేడి కాఫీ తాగుతూ, పేపర్ తిరగేస్తూ, వార్తలు, విశేషాలు పరికిస్తూ, సినిమా బొమ్మలు, కార్టూన్ లు ఎంజాయ్ చేస్తూ, దేశ - విదేశ రాజకీయ పోకడలు గమనిస్తూ, అవన్నీ బుర్రలోకి వెళ్ళకుండా జాగ్రత్త పడేవాళ్ళం.

టీవీ వార్తల సమయానికి వార్తలు చదివేవాళ్ళ అందం - చందం, కట్టూ - బొట్టూ, వేషం - భాష గమనిస్తూనే, వార్తల్ని ఆసక్తిగా వినేవాళ్ళం. వార్తాహరులు చెప్పేవన్నీ నిజాలని నమ్మేసిన అమాయకపు రోజులవి !

అన్నీ మంచివార్తలే చెబుతూ, దేశం ఎలా ముందుకు పరిగెడుతోందో చెప్పేవారు. మన నాయకులు, తెల్లటి బట్టలేసుకుని, మెళ్ళో పూలదండలేసుకుని, నవ్వుతూ,

రకరకాల అభివృద్ధి కార్యక్రమాలకు రిబ్బన్లు కత్తిరిస్తుంటే, చూసి, వాళ్ళ చేతుల్లో మన దేశం, సురక్షితంగా, సుభిక్షంగానే వుందని తృప్తిగా నిట్టూర్చేవాళ్ళం.

మన ఆరోగ్యమూ బాగానే వుండేది. వేళకి కాలకృత్యాలు జరిగిపోయి, ఆకలి, నిద్ర, ఆనందం బాగానే ఉండేవి. ఆంధ్రప్రభ పేపర్లో రావూరి భరద్వాజ గారు ప్రతిరోజూ రాసిన "ఆషామాషీ", "క్రిష్టిన్ కీలర్ హత్య కేసు" లాంటి డిటెక్టివ్ డైలీ సీరియల్స్ చదువుకుని, ఎంత ఆనందించామని !

యద్దనపూడి, కోడూరి, మాదిరెడ్డి, యండమూరి,చందు సోంబాబు లాంటి వాళ్ళు మనకి వారపత్రికల్లో చేసిన సీరియళ్ళ 'ఎడిక్షన్' అలాంటిలాంటిదా ?

ఆ వారపత్రిక దొరక్కపోతే, ఆరోజంతా తిక్క తిక్కగా వుండేది. అవి చాలక, యువ, సితార, జ్యోతిచిత్ర, విజయచిత్ర లాంటి సినిమా పత్రికలు, చందమామ, బాలమిత్ర, లాంటి కాలక్షేపం బఠాణీలు, బ్లిట్జ్, ఇల్లస్ట్రేటెడ్ వీక్లీలు ఉండనే ఉన్నాయ్ ! ఇంక ఇంటింటికీ సైకిల్ మీద తెచ్చిచ్చే అద్దె నవలలు, డిటెక్టివ్ నవలల గురించి సరే సరి !


అవన్నీ చదువుతూనే... మధ్య మధ్యలో వీధి గేటుకేసి ఓ కన్నేసి ఉంచేవాళ్ళం, పోస్టుమేను మనింటిముందు సైకిల్ కి స్టాండు వేసి, మన ఉత్తరాల డబ్బాలో ఏవైనా వేసున్నాడా - లేదా అని చూడ్డానికి ! 'దసరా మామూలు ఇచ్చాంగా...రోజుకో ఉత్తరమైనా ఇవ్వద్దా?' అని మన భావన

ఇంక ఆనాటి సినిమాలైతే...అబ్బో... ఆ దృశ్యాలు.. నయనా నందకరం... మాటలు...మనోహరం... పాటలు.. శ్రవణానందకరం !

ఎంచక్కా.... అప్పట్లోనే కేవీరెడ్డి, నాగిరెడ్డి, చక్కన్నలు కలిసి కూచుని కనిపెట్టిన డెస్కు టాపు కంప్యూటర్ లో సావిత్రికి...వీడియో కాల్ లో నాగేసర్రావు కనపడగానే, ఆవిడ ఆశ్చర్యానంద పడిపోతుంటే, మన నాగేసర్రావు, చొక్కా లేకపోయినా, వాటంగా - ఏటవాలుగా, ఒక ఓణీ లాంటి వల్లెవాటు వేసుకుని, చేతిలో బాణం వదలకుండా, ఓ మాంఛి రొమాంటిక్ లుక్కు ఇస్తూ, "నీవేనా నను తలచినది?" అని ప్రశ్నిస్తూ, ఒక పూలబాణం సావిత్రి వైపు సంధిస్తే, అదొచ్చి మనక్కూడా తగిలేది.

ఈలోగా సావిత్రమ్మ, సిగ్గూ - అందం కలబోసి, 'అలాకాదు', "నువ్వే నన్ను తల్చుకున్నావ్" అని నిగ్గదీస్తూ, ఒక చిన్న డాన్స్ కూడా చేస్తే, మనం ఏదో మూడ్ లోకి వెళ్ళిపోయి, మరేదో రసానుభూతి పొందేసి, మనదోవన మనం రిక్షాలో ఇంటికొచ్చేసినా, అదే రిక్షాలో, మనల్ని వదలకుండా, రసానుభూతి కూడా మనతోబాటు వచ్చేసి, పది రోజులపాటు అల్లరిపెట్టేది. వాళ్ళని మళ్ళీ మళ్ళీ చూడాలనిపించి, అపురూపంగా దాచుకున్న డబ్బుల్ని తీసి, ఎన్నోసార్లు 'విజయా' వాళ్ళకిచ్చేశాం !

ఈ మధ్యకాలంలో...సినిమాలు ఎలా తీస్తారో, నాయికా - నాయకులు ఏకాంతంగా యూరోపు కొండల్లో ఒకళ్ళ కళ్ళల్లోకి ఒకళ్ళు చూసుకుంటూ, ఒకళ్ళ ఒళ్ళోకి ఒకళ్ళు ఒదిగిపోతుంటే,



చుట్టూ ఎంతమంది వుంటారో చూపించేస్తుంటే,

"ఛీ... పాడు...అంతమందిముందు ఎలా ప్రేమించుకుం టారబ్బా?" అని మనం తెగ సిగ్గుపడిపోయి, 'అప్పట్లో... భార్యాభర్తలం కూడా... ఇంకొకళ్ళెదురుగా పక్కపక్కల్ని కూచుం దుకు ఎందుకు, అంత ఇదైపోయేవాళ్ళం ?' అని బాధపడిపోతున్నాం !

బహుశా ఇప్పటి సినిమా వాళ్ళు మన పక్కింటి వాళ్ళలాగే కనిపిస్తూ, వాళ్ళు కష్టపడి చేస్తున్నట్టు నటిస్తున్న డాన్స్ లు, ఫైట్ లు చెయ్యడం ఎంత సులువో తెలిసిపోతుంటే, ఆ థ్రిల్లు రావట్లేదు !

నాటి రసానుభూతులు...ఇంటిదాకా రావడం మాట దేవుడెరుగు... సినిమా హాల్లో కూడా కలగట్లేదు !

మార్పు సహజం కాబట్టి, అన్ని రంగాల్లోలాగే, మన జీవితాల్లోనూ, అలవాట్లలోను, ఆసక్తుల్లోనూ, మార్పులు వచ్చి, స్పీడు పెరిగిపోయి, టెక్నాలజీ సాయంతో అన్నిరకాల మాధ్యమాలు మనకి దగ్గరైపోయి, ఏది చూడాలో - ఏది చదవాలో - ఏది వినాలో, ఏది నమ్మాలో - ఏది నమ్మకూడదో - తెలీక, తికమక పడిపోతూ, మన వంశంలో ఎవరికీ లేని రోగాలు టోకుగా తెచ్చేసుకుని, డాక్టర్లకీ, హాస్పిటళ్ళకీ, మందుల కంపెనీల వాళ్ళకీ మహారాజ పోషకులం అయిపోగా, కాలకృత్యాలు గతి తప్పిపోయాయి. ఎప్పుడు, ఎక్కడ, ఏ అవసరం వస్తుందో తెలీనంతగా వుంది...పరిస్థితి !

ఫలానా టైముకి అన్నం తినాలి, ఫలానా టైముకి పడుక్కోవాలి అనేవి గతస్మృతులు !

పొద్దున్న టీవీ చూస్తూ ఓ కునుకు లాగేస్తునాం. అర్థరాత్రి లేచికూచుని, ఏంజెయ్యాలో తోచక, సెల్‌ఫోన్‌ని హింస పెట్టేస్తున్నాం. 24 గంటలూ టీవీ ఛానళ్ళ వాళ్ళు మన సేవలో తరిస్తున్నారు కాబట్టి, వాళ్ళని చూస్తూ కూచుంటే, బీపీ ఎగదన్ని, లేక పడిపోయి, దాని తోబుట్టువు, "రక్త పంచదార" ని తోడుగా తెచ్చుకుంటోంది !

మనకు స్పృహ వచ్చేసరికి, చుట్టూ తెల్ల కోట్లు, ఆకుపచ్చ గౌన్లు, టోపీలు వేసుకుని, కత్తెర్లు, పట్టకార్లు పట్టుకుని, ఏవేవో గొట్టాలు మన ముక్కుల్లో - నోట్లో పెట్టి మనల్ని బంధించేసి, ఎవరెవరో హడావిడి చేసేస్తున్నారు !

కళ్ళుతెరిచి, "నేనెక్కడున్నాను?" అని సినిమాలోలాగ అడిగితే" వీడికి మత్తెక్కినట్టు లేదు. చూడండ్రా.."అంటున్నారు !

టీవీ వాళ్ళు చర్చలకు బదులు, రచ్చలు పెడుతుంటే, వాళ్ళ మాట్లాడుకోడం తక్కువ - పొట్లాడుకోడం ఎక్కువ అయిపోయి, మనకి ఎవరితో ఏకీభవించాలో తెలియక, టీవీ కట్టేస్తున్నాం.

టీవీలో డైలీ సీరియళ్ళు చూస్తే, మనక్కూడా శాడిజం వచ్చేస్తుందేమోని భయంగా వుంది !

ఇప్పటి గెడ్డాలు పెంచుకున్న నాయకుల్నీ, సినిమా వాళ్ళనీ టీవీల్లో చూస్తుంటే, పిల్లలు ఝుడుసుకుంటారనిచెప్పి, వాళ్ళ భాష వింటే పాడైపోతారనే భయంతో, టీవీ చూణ్ణివ్వకుండా,

తలో చైనా టాబ్బు కొనిచ్చేసి, చైనా వాళ్ళ గేములు ఆడు కుని, చైనా వాడి ఆదాయం బాగా పెంచమని చెబుతున్నాం.

ఇంక మన విజ్ఞానదాయక న్యూస్ పేపర్ల సంగతికొస్తే.. ముప్ఫయ్ పేజీల లావుపాటి పేపర్ కొనుక్కుని, ఎన్నో మొదటి పేజీలలో, మొత్తం పేజీ అంతా ఆక్రమించేసిన నాయకులు, వాళ్ళ పార్టీవాళ్ళ ఫోటోలు, లేక రకరకాల బంగారు- వజ్రా భరణాల గుండు బాస్‌ల బొమ్మలు, వాళ్ళ సందేశాలు, మధ్య మధ్యలో ఎవరెవరో కొట్టుకుచచ్చిన వార్తలు, ప్రమాదాలు జరిగిన తీరు తెన్నులు, మృతుల ఫోటోలు, పరువు హత్యలు జరిపించిన కథావిధానాలు, శాస్త్ర రంగంలో మన దేశం సాధించిన అభివృద్ధి గురించి రాస్తూ, పక్కనే దినఫలాలు, అదృష్ట సంఖ్యలు సూచిస్తూ, ఏ సినిమా ఎన్ని వందలకోట్లు సంపాదించింది, హీరోల అభిమాన సంఘాల ఎన్నికల ఫలితాల వివరాలు, క్రీడలు, ధర్మ - భక్తి ప్రవచనాలు, పక్కనే టెర్రరిస్టు చర్యల్లో కుప్పకూలిన భవనాల ఫోటోలు, పక్క పేజీలో ఖరీదైన కార్ల ఫోటోలు, వివరాలతో ప్రకటనలు, షేర్ మార్కెట్లు ఎలా కుప్పకూలిపోయి, ఎన్ని లక్షలకోట్ల మదుపరుల ధనం ఆవిరైపోయిందో వివరిస్తూ, ఆఖరి పేజీలో ఎక్కడో... ఎవరో సంఘసేవ చేసిన సంఘటనలు, చదివేశాక,

మనకి మనసు భారమై, తల పట్టేసి, నరాలు మెలికలు తిరిగి, కండరాలు కొంకర్లు పోతుంటే, ఇంకో నాలుగు కాఫీలు తాగేసి, ఆకలి అటకెక్కితే, ఆ పూటకి టిఫిన్ తో సరిపెట్టుకుని, ఎమ్మెస్ సుబ్బలక్ష్మి గారి "భజగోవిందం" కీర్తన పెట్టుకుని, కళ్ళు తేలేసి, కాళ్ళు పైకెట్టి, ఈజీ ఛైర్లో సేదదీరుతున్నాం !

"ఇంతేరా ఈ జీవితం...తిరిగే రంగుల రాట్నము..."

**- పీసపాటి శ్రీనివాస్**

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 19, డిసెంబర్ 2024



## మీ ప్రయాణం కష్టమైనది... కానీ సాధ్యమైనది

- **ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్**



**విజయవాడ, మహానాడు:** 'దేశంలో ఎంతోమంది కోట్లాది మందితో సివిల్ సర్వీసెస్ విద్యార్థులు పోటీ పడుతున్నారు. సివిల్ సర్వీసెస్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలనే విద్యార్థుల ప్రయాణం కష్టమైనది... క్లిష్టమైనది కానీ సాధ్యమైనది. జీవితంలో సాను కూల దృక్పథం ఉన్నవారే పైకి వస్తారు. విద్యార్థులు ముందుకు సాగాలనే పట్టుదల, అవకాశాలను అందిపుచ్చు కోవాలనే ఆకాంక్ష కలిగి ఉండాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలో బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సివిల్ సర్వీసెస్ స్టడీ సర్కిల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీసీ సంక్షేమం, ఇ.డబ్ల్యు.ఎస్ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవితతో కలిసి కృష్ణప్రసాదు పాల్గొన్నారు.

ఈ కార్యక్ర మానికి సభాధ్యక్షత వహించిన శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడారు. సమయ స్ఫూర్తి, తెలివితేటలు, అకుంఠిత దీక్ష, కఠోం శ్రమతో లక్ష్యాలను సాధించాలి. ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు నాయకత్వంలో ఏపీ పురోగ మిస్తోందన్నారు.

నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో మీరందరూ భాగస్వాములు కావాలి. మట్టిలో నుంచే మాణిక్యాలు పుడతారు. మీ కుటుం బాలు వెనుకబాటు తనాన్ని జయించాలంటే మీరంతా ఉన్న తంగా ఎదగాలి. మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేర్చాలన్నారు.

# ప్రజల దాహం తీర్చే అమృతధార కురిపిద్దాం

- **గత ప్రభుత్వంలో చేసిన జల్ జీవన్ మిషన్ పనులన్నీ నిరూపయోగం**
- **కేరళ రూ. 45 వేల కోట్లు కోరితే, ఏపీ రూ.26 వేల కోట్లకే ప్రతిపాదనలు పంపింది**
- **గత పాలకుల తప్పిదాలతో పథకం అస్తవ్యస్తం**
- **పైపులు, బోర్లు వేసి పథకం ఆలోచనకు తూట్లు పొడిచారు**
- **కేంద్ర మంత్రిని రూ.70 వేల కోట్లు కావాలని కోరాం**
- **సమగ్ర డీపీఆర్ తయారీ చేసి అందిస్తే పథకం గడువు పెంచేందుకు కేంద్రం సుముఖం**
- **జిల్లా యూనిట్‌గా శాశ్వతంగా మంచినీటి వెతలు తీర్చేలా ప్రణాళిక తయారు చేయండి**
- **మానవతా దృక్పథంతో ప్రజల కోసం సమష్టిగా పనిచేద్దాం**
- **ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

**విజయవాడ, మహానాడు:** జల్ జీవన్ మిషన్ పనుల్లో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలని, ఇప్పుడున్న నీటి వనరులకు కొత్తరూపు తీసుకురావడంతో పాటు కొత్త నీటి వనరులను సృష్టించుకోవడం అవసరమని, నీటి నిర్వహణ, సరఫరా విష యంలోనూ పటిష్ఠమైన ప్రణాళిక ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. జల్ జీవన్ మిషన్ అమలు పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను విజయవాడలో బుధవారం ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి కె. పవన్ కల్యాణ్ ప్రారంభించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే బృహత్తర ప్రణాళికతో అంతా కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. జల్ జీవన్ మిషన్ పనులకు ఎలా మొదలుపెట్టాలి... ఎలా ముందుకు తీసుకెళ్లాలి... పటిష్ఠంగా ఎలా పూర్తి చేయాలనే విషయాలను అధికార యంత్రాంగం సమన్వయం చేసుకొని పనిచేయాలని, కేవలం పనులు చేసి వదిలేయడం కాకుండా, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు (గ్రీవెన్స్) కోసం కూడా ప్రత్యేక సమయాన్ని కేటాయించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల మంచినీటి అవసరాలను గుర్తించి ముందుకు వెళ్లాలి. జల్ జీవన్ పనులన్నీ ప్రజలకు ఫలాలు అందించాల్సిన తరుణంలో వారి సూచనలకు పెద్దపీట వేయాలి. జన వనరుల లభ్యత, వాటి నుంచి పొందాల్సిన ప్రయోజనం, ఇతర అంశాలను నిశితంగా పరిశీలించి శాశ్వతంగా ఫలితాలు అందేలా జల్ జీవన్ మిషన్ పనులను మొదలుపెట్టాలన్నారు.

### ఇప్పటికీ మంచినీటి కోసం వెతలు

స్వాతంత్ర్యానంతరం భారతదేశం ప్రజలకు మంచినీటిని అందించేందుకు లక్షల కోట్లను ఖర్చు చేసిందన్నారు. ప్రతి మనిషికి స్వచ్ఛమైన మంచినీరు అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. ప్రతి మనిషి సగటున 55 లీటర్ల మంచినీరు అందించాలనే ఉన్నత లక్ష్యంతో 2019లో జల్ జీవన్ మిషన్ పథకం ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షల మేరకు మొదలైం దన్నారు.. 2008లో ఆదిలాబాద్ తండాల్లో తిరుగుతున్నపుడు చూపులేని ఓ వృద్ధురాలు కాస్త నీళ్లిప్పించయ్యా.. అన్న మాట నాకెప్పుడూ తల్చుకున్నా కళ్లలో గిర్రున నీళ్లు తిరిగేలా చేస్తాయన్నారు.

నా శాఖల్లో అత్యంత కీలకమైంది.. నాకు ఇష్టమైంది గ్రామీణ ప్రాంతాలకు మంచినీటి అందించే కీలక బాధ్యత, స్వచ్ఛమైన మంచినీరు అందితే ప్రజల సంతోషం అంతాఇంతా కాదని, వారికి స్వచ్ఛమైన నీరు అందితే చాలావరకు ఇతర





సమస్యలు తొలగిపోతాయన్నారు. ప్రజలంతా ఆనందంగా ఉండటానికి మంచినీరు అందడం అనేది ప్రధానమన్నారు.

### కేరళ కంటే తక్కువగా ప్రతిపాదనలు

నేను వ్యక్తిగతంగా చాలాసార్లు జల్ జీవన్ మిషన్ పనుల గురించి సమీక్ష చేశాను. ఇంతటి కీలకమైన పథకం, ప్రజలందరికీ మేలు చేసే ఈ పథకం తీరుతెన్నులను, జరిగిన పనులను తెలుసుకున్నానన్నారు. కానీ, అనుకున్నంత విజయవంతంగా పనులు జరిగలేదన్నారు. 2019లో జల్ జీవన్ మిషన్ పథకం ప్రారంభించే ముందు ప్రతి రాష్ట్రం మంచి నీటి అవసరాలకు సంబంధించి, ప్రతి ఒక్కరికీ మంచినీరు అందించేందుకు ఎంత మేర నిధులు అవసరం అవుతాయని కేంద్రం రాష్ట్రాలను అడిగింది.

ఉత్తర ప్రదేశ్ రూ.1.50 లక్షల కోట్లు, మధ్యప్రదేశ్ రూ. 83 వేల కోట్లు, గుజరాత్ రూ. 32 వేల కోట్లు, కేరళ రూ. 45 వేల కోట్లు అడిగిందన్నారు. కేరళ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కంటే చాలా చిన్న రాష్ట్రం, అయినప్పటికీ వారు భవిష్యత్తు అవసరాలు, ప్రజలకు అందించాల్సిన పూర్తి మంచినీటి పనులు కావాలంటే నిధులు ఎక్కువ అవసరం అనే కోణం ఆలోచించి అంత మొత్తం అడిగారన్నారు. గత ప్రభుత్వ పాలకులు మాత్రం ఆంధ్రప్రదేశ్ కు కేవలం రూ. 26 వేల కోట్లు చాలు అన్నట్టుగా ప్రతిపాదనలు పంపారన్నారు. దీంతో కేంద్రం మొదటి దశలో రూ. 4,787 కోట్ల పనులు మంజూరు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో కచ్చితంగా రాష్ట్ర వాటాగా మ్యాచింగ్ గ్రాంటు కేటాయించాలనే నిబంధన ఉంటుందన్నారు. జల్ జీవన్ మిషన్ పనులకు రాష్ట్ర ప్రభుత్వం తగిన మ్యాచింగ్ గ్రాంటు కూడా విడుదల చేయకపోవడంతో కేంద్రం ఇచ్చిన నిధులను కూడా సద్వినియోగం చేసుకోలేకపోయామన్నారు.

### పథకం ఆశయాలకు తూట్లు పొడిచి బోర్ వెల్స్‌కు అనుసంధానం

జల్ జీవన్ మిషన్ పనుల్లో శాశ్వత నీటి వనరుల మీద దృష్టి సారించడం అనేది కీలకం. నేను ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్‌పాటిల్‌తో సమవేశమైనప్పుడు కూడా గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకంలో సమీపంలోని రిజర్వా యర్లు, ఇతర అతి పెద్ద నీటి వనరుల నుంచి నీటిని గ్రామాలకు ఇవ్వాల్సింది పోయి భూగర్భ జలలాను బోర్ల ద్వారా అందించే ఏర్పాట్లు చేసిందన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేం దుకు ఈ పథకం అధిక ప్రాధాన్యం ఇస్తే, గత ప్రభుత్వం మాత్రం రిజర్వాయర్లు, నీటి వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకోకుండా కేవలం బోర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందించిందన్నారు.

రాష్ట్రంలో 38 మేజర్ రిజర్వాయర్ల ద్వారా 95.44 లక్షల మంచినీటి కుళాయిలకు అనుసంధానం చేయాల్సి ఉందన్నారు. అయితే గత ప్రభుత్వ పాలకులు మాత్రం కేంద్ర జల్ జీవన్ మిషన్ నిబంధనలకు వ్యతిరేకంగా రూ. 4 వేల కోట్లు ఖర్చు చేసి బోర్ల ద్వారా నీటిని అందించేందుకు ఇష్టానుసారం పనులు చేశారన్నారు. నీటిని ఎక్కడ నుంచి.. ఎలా తీసుకురావాలి..? ఏ పద్ధతిలో నీటిని అందించాలనే కనీస అవగాహన లేకుండా, ముందుగా గ్రామాల్లో పైపులైన్లు వేసేశారన్నారు.

### కేంద్ర పెద్దలకు రూ.70 వేల కోట్ల అవసరం అని చెప్పాం

కొత్త ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సూచనల ప్రకారం జల్ జీవన్ మిషన్ పథకంలో రిజర్వాయర్లు, నీటి వనరుల నుంచి నీటిని ఎంత బలంగా గ్రామాలకు అందించాలనే విషయంలో



కసరత్తు చేశామని, ఇటీవల కేంద్ర మంత్రి సీఆర్. పాటిల్ ని కలిసినప్పుడు కూడా రాష్ట్ర మంచినీటి అవసరాలకు మేరకు, జల్ జీవన్ మిషన్ పథకం లక్ష్యాల మేరకు కనీసం రూ. 70 వేల కోట్లు అవసరం అవుతాయని, రాష్ట్రానికి కేటాయించిన నిధులను పెంచాలని కోరానన్నారు. దీనికి కేంద్ర మంత్రి మీకు రూ. 70 వేల కోట్ల అవసరాలకు సంబంధించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) సమర్పించాలని కోరారన్నారు. దీనిపై ఇప్పుడు దృష్టి సారించాం, రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు మంచినీరు అందించేందుకు అవసరమైన పనులకు సంబంధించిన పూర్తిస్థాయి ప్రాజెక్టు రిపోర్టును జనవరి, 2025 లోగా రూపొందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, దీన్ని కేంద్ర మంత్రివర్యులకు పంపుతామన్నారు.

### సర్వే ద్వారా అసలు లెక్కలు బయటకు....

నేను ఏ జిల్లాకు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లినా ప్రజలంతా మాకు మంచినీరు లేదని చెబుతున్నారన్నారు. దీంతో అధికార యంత్రాంగాన్ని నేను గత ప్రభుత్వం అసలు జల్ జీవన్ మిషన్ పనుల్లో ఏం పనులు చేసిందన్నారు. ఎంత మందికి మంచినీటి అందించింది, ఎన్ని కుళాయి కనెక్షన్లు ఇచ్చారు? వాటి పరిస్థితి ఏంటీ అనే దానిపై పల్స్ సర్వేను యుద్ధ ప్రాతిపదికన చేయాలని చెప్పామన్నారు. గత ప్రభుత్వ పాలకులు చెప్పిన లెక్కల్లో 70.04 లక్షల కుటుంబాలకు నీటి కుళాయిలు ఇచ్చేశామన్నారు. ఇంకా 25.40 లక్షల కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని చెప్పారు. 4 వారాల పాటు నిర్వహించిన పల్స్ సర్వే నిర్వహిం చిన తర్వాత 85.22 లక్షల కుటుంబాలకు, 55.37 లక్షల కుటుంబాలకు కుళాయి కనెక్షన్ ఇచ్చినట్లు, 29.85 లక్షల కుటుంబాలకు కుళాయికనెక్షన్ ఇవ్వాల్సి ఉందని తేలిందన్నారు.

### అమృతధారలో పక్కా ప్రణాళికతో డీపీఆర్ తయారు చేద్దాం

ఇప్పుడు ఈ అమృతధార వర్క్ షాపు లో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాల అధికారులకు చెప్పేదేమంటే జల్ జీవన్ మిషన్ పనుల పూర్తి కోసం కేంద్రం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందన్నారు. దీన్ని ఉపయోగించుకొని మనమంతా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చే బాధ్యతను తీసుకోవాలి. శాశ్వతంగా వారి సమస్యను తీర్చేలా, గ్రామీణులకు స్వచ్ఛమైన మంచినీరు అందేలా మానవాత దృక్పథంలో కలిసి పనిచేద్దాం. జల్ జీవన్ మిషన్ లో కేవలం పైపులైన్లు వేసి హడావుడి చేయకుండా, ప్రతి గ్రామీణుడికి రోజుకు సగటున 55 లీటర్ల మంచినీరు అందించే బృహత్తర బాధ్యతను తీసుకుందన్నారు.

కేంద్రం ఇచ్చే నిధులు ఎక్కడా దుర్వినియోగం కాకుండా పథక లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని పనిచేయాలి. దీనికి అందరి సహకారం కావాలి. కేవలం పైపులైన్లు వేసి చేతులు దులుపుకోకుండా, అన్ని సాంకేతిక అంశాలు పరిశీలించి చివరి ప్రాంతాలకు సైతం మంచినీరు అందేలా చూడాలి. జల్ జీవన్ నిధుల్లో ఒక్క రూపాయి కూడా పక్కదారి పట్టకుండా పక్కా ప్రణాళికతో డీపీఆర్ తయారు చేయండి. సమగ్రంగా, సంవృద్ధిగా గ్రామీణ ప్రజలకు తాగునీరు అందించే బాధ్యతను తీసుకుందాం.

### పథకం ఫలాలు అందరికీ అందాలి

జల్ జీవన్ మిషన్ నిధులు ఇన్నివేల కోట్లు ఖర్చు చేస్తున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం నాకు చాలాచోట్ల దారుణమైన పరిస్థితులే కనిపించాయి. గత ప్రభుత్వం కనీసం ఫిల్టర్ బెడ్స్ కూడా చాలా చోట్ల మార్చలేదు. రూ.5 లక్షలు వెచ్చిస్తే ఫిల్టర్ బెడ్లకు ఇసుకను మార్చవచ్చు. అది కూడా చేయలేదు. వాటర్ షెడ్ పథకం ఉపయోగించుకొని, నీటి నిర్వహణపై ప్రధానంగా దృష్టి సారించి ఈ గొప్ప ప్రయత్నంలో అంతా భాగస్వామ్యం అవుదాం. నేను డిప్యూటీ సీఎం హోదాలో మాట్లాడి మిమ్మల్ని ఆదేశించడం లేదు. ఈ గొప్ప కలను తీర్చేందుకు అంతా సమష్టిగా పనిచేయాలని అభ్యర్థిస్తున్నాను. కోటి కుటుంబాల సు, రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సురక్షిత మంచినీటిని అందించాలనే ధ్యేయంతో ముందుకు వెళ్లే కార్యక్రమంలో మనసు పెట్టి పనిచేద్దామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి విభాగం ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ప్రధానలక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పరిశుభ్రమైన మంచినీరు అందించడమేనన్నారు. దీనిపై లోపాలను సరిదిద్ది పథకాన్ని అత్యున్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ రోజు వర్క్ షాపు ఏర్పాటు చేశామన్నారు.

కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ, గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం చీఫ్ ఇంజినీర్ సంజీవరెడ్డి, హరిరామ నాయక్, జలవనరుల చీఫ్ ఇంజినీరు వెంకటేశ్వర్లు అన్ని జిల్లాల నుంచి ఈఈ లు, ఎస్ఈ లు పాల్గొన్నారు.

## 'నగరపాలిక'ల అభివృద్ధికి డీపీఆర్ సిద్ధం చేయండి

- **ఆర్థిక, పరిపాలన వ్యవస్థను గాడిలోకి తీసుకుని వస్తాం**
- **ఫిబ్రవరి 2025 నాటికి పనులను ప్రారంభించి, రానున్న రెండేళ్ళ లో పూర్తి**
- **త్వరలో ఎన్నికలు**
- **రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ**

**రాజమహేంద్రవరం, మహానాడు:** ఆదాయం లేకుండా నగర పాలక సంస్థలు, పురపాలక సంఘాలు స్వీయ ఆర్థిక అభివృద్ధి సాధ్యం కాదన్నది వాస్తవం అని ఆ మేరకు వాస్తవి కతను అనుసరించి చర్యలు తీసుకోవాలని, ఎవ్వరినీ ఇబ్బందులకు గురిచేయవద్దని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ ఆదేశించారు. బుధవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆర్ఎమ్‌సికి చెందిన కార్యాచరణ ప్రణాళిక, 2027 గోదావరి పుష్కరాలు నేపథ్యంలో రూపొందించిన ముందస్తు ప్రతిపాదనలపై కలెక్టర్ పి.ప్రశాంతి, రుడా ఛైర్మన్, స్థానిక శాసన సభ్యులు, మునిసిపల్ కమిషనర్ లతో సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిపాదించిన పనులు, ఇంకా చేపట్టవలసిన పనులు, మంచినీరు, డ్రైనేజీ వ్యవస్థ, పన్నుల వసూళ్ల పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించినట్టు తెలిపారు. వాటిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి గతంలో పన్నులు వేయని ఆస్తులకు పన్నులు వేయడం, అదనపు నిర్మాణాలు చేపట్టిన వాటికి పన్నులు విధించాలని సూచించారు. గతంలో పన్నులు వెయ్యనవి, పన్నులు వసూలు కానీ వాటిపై దృష్టి పెట్టాలని, గతంలో టీడీపీ హయంలో వాటిపై దృష్టి పెట్టడం వల్ల పన్నులు పెంచడం జరగలేదని మంత్రి పేర్కొ



న్నారు. నగరపాలక సంస్థకు ఆదాయం సమకూర్చే వాటిపై నివేదిక ఇచ్చినట్టు తెలిపారు.

మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ వివరిస్తూ, మునిసిపల్ షాప్స్ లో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు కొందరు సబ్ లేజ్ కి ఇచ్చారని వాటికీ సంబంధించి ఆక్షన్ వేయనున్నట్టు తెలి పారు. మురుగు డిసిల్టేషన్ పనులు యాంత్రీకరణ, మన్యువల్ గా సమాంతరంగా నిర్వహిస్తూ తెలిపారు. సఫాయి కర్మచారి పథకం కింద వాహనాలు సమకూర్చాలని, అందుకు సంబం ధించిన లబ్ధిదారులను గుర్తిస్తామన్నారు. అదే సమయంలో రానున్న 2027 గోదావరీ పుష్కరాలు నేపథ్యంలో రాజ మహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ పరిధిలో ప్రతిపాదించిన పనులపై సమగ్రంగా చర్చించినట్టు తెలిపారు.

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించినట్టు తెలిపారు. ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకు ద్వారా గతంలో ప్రతిపాదించిన పనులను ఫిబ్రవరి నెలలో పునర్ ప్రారంభించనున్నట్టు తెలిపారు. 70 శాతం ఏడీబీ రుణం, మిగిలిన 30 శాతం ప్రభుత్వ గ్రాంటు విడుదల చేస్తుందన్నారు. ఇందులో భాగంగా 70 శాతం నిధుల కేటాయింపు కోసం ముఖ్యమంత్రి చొరవ తీసుకుని ఏడీబీ బ్యాంకు ముందుగా నిధుల విడుదల చేయాలని కోరగా సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. రానున్న 18 నెలల్లో ఆయా పనులు పూర్తి చేస్తామన్నారు.

పట్టణ ప్రాంతాల్లో మంచినీటి కొరకు అమృత్ 2.0 పథకం కింద రూ.8400 కోట్ల కేంద్రం గ్రాంటూ ఉండగా, ఇందులో కేంద్రం 36.70 శాతం గ్రాంటు ఇస్తున్నట్టు, మిగిలిన మొత్తాన్ని స్థానిక సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం, 15 వ ఫైనాన్స్ నిధులను అనుసంధానం చేయనున్నట్టు మంత్రి తెలిపారు. 2027 గోదావరి పుష్కరాలు నేపథ్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేశారని, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో రు.1587.80 కోట్లతో, కొవ్వూరు డివిజన్ పరిధిలో రూ.280.90 కోట్ల తో ప్రతిపాదనలను సిద్ధం చేశారని, ముఖ్యమంత్రి సమక్షంలో చర్చించనున్నట్టు తెలిపారు. మరో 15 రోజుల్లో జిల్లాకి చెందిన అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్టు మంత్రి నారాయణ తెలిపారు. 2014లో నిర్వహించిన పుష్కరాల సమయంలో పురపాలక మంత్రిగా ఉండి, రెండు వేల కోట్ల రూపాయలతో నాలుగు మాసాల్లో అభివృద్ధి పనులు చేపట్టి, పూర్తి చేసినట్టు తెలిపారు.

ప్రజలపై భారం పడకూడదని లక్ష్యంతో 2014-19 మధ్యకాలంలో ఒక్క పైసా కూడా టాక్స్ రూపంలో పెంచలేద న్నారు. పురపాలక సంఘాలకు 1500 కోట్ల రూపాయలు టాక్స్ రూపంలో వస్తుందని, అండర్ అసైన్మెంట్, అసైన్మెంట్ కానివి, వాటర్ టాక్స్ సంబంధిత వసూలు కానీ పన్నులు ప్రజలు, సంస్థలు చెల్లించడం ద్వారా రూ. 750 కోట్ల ఆదాయం పెరగటంతో పాటు మొత్తం రూ. 2100 కోట్లు ఆదాయం సమకూరిందన్నారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో రు.79 కోట్ల బకాయిలు వసూలు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందులో ప్రైవేటుగా 40 కోట్లు బకాయిలు ఉన్నా యని, ఇప్పటివరకు తొమ్మిది కోట్లు వసూళ్ళు చేశారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల బకాయిలు వసూలు చేసే క్రమంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తుందని పేర్కొన్నారు.

రానున్న జూన్, జూలై మాసాల్లో పురపాలక సంఘాలకు ఎన్నికలు నిర్వహించే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ ప్రక్రియపై ఇప్పటికే సంబంధిత అధికారులతో పలు సమీక్షలు నిర్వహించామన్నారు. రానున్న మూడు సంవత్సరాల్లో రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం అని స్పష్టం చేశారు. అమరావతి లో రూ. 45 వేల కోట్ల చేపట్టనున్న ఐదు ఐకానిక్ టవర్స్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియనులో త్వరలోప్రారంభించి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు.

కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ శాసన సభ్యుడు ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం శాసన సభ్యుడు బత్తుల బలరామకృష్ణ, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఎస్. వెంకటరమణ చౌదరి, ఆర్ ఎమ్ సి అధికారులు, రుడా, ఇతర సమన్వయ అధికారులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 19, డిసెంబర్ 2024



## రూ.30 కోట్లతో నూజివీడు మార్కెట్ యార్డ్ అభివృద్ధి

- నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెరిగేలా నాణ్యమైన దిగుబడికి రైతులు కృషి చేయాలి
- రైతులు మామిడి నాణ్యత పెంచితే ఎయిర్ కార్గో సేవలు కూడా అందుబాటులోకి తెస్తాం
- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి

**ఏలూరు/ నూజివీడు:** నూజివీడు మామిడికి మరింత ఇమేజ్ చేకూర్చి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు నూజివీడు మార్కెట్ యార్డును 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. స్థానిక మార్కెట్ యార్డులో బుధవారం మార్కెట్ యార్డులో మామిడి మార్కెట్ సౌకర్యాల ఏర్పాటుపై రైతులు, వ్యాపా రస్తులు , అధికారులతో మంత్రి సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. నూజివీడు మామిడికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, కానీ ఇటీవల కాలంలో నాణ్యమైన మామిడి దిగుబడి రాకపోవడంతో రైతులు ఆర్థికంగా ఎంత గానో నష్టపోతున్నారన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, రైతాంగ సంక్షేమానికి సబ్సిడీతో కూడిన పథకాలను అందిస్తున్నారన్నారు.

గత ప్రభుత్వం విస్మరించిన మామిడి పంటకు భీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తామని మంత్రి చెప్పారు. నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెంచేందుకు నాణ్యమైన మామిడి పంటకు రైతులు కృషి చేయాలనీ మంత్రి పిలుపు నిచ్చారు. రాష్ట్ర మంత్రి లోకేష్ యువగళం పాదయాత్రలో నూజివీడు ప్రాంతంలోని మామిడి రైతులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, ఈ మేరకు మామిడి రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డులో వివిధ మౌలిక సదుపాయాలను 30 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేస్తున్నామని, వీటిని వినియోగించుకుని నాణ్యమైన మామిడి దిగుబడి అందించి నూజివీడు మామిడి ఇమేజ్ ను కాపాడుకోవలసిన బాధ్యత రైతులు, వ్యాపారులు, శాస్త్రవేత్తలపై ఉందన్నారు.

నాణ్యమైన మామిడి దిగుబడికి తీసుకోవలసిన అవసర మైన చర్యలు, రైతులకు అవగాహన కలిగించేందుకు ఉద్యా నవన, మార్కెటింగ్, మామిడి పరిశోధన శాస్త్రవేత్తలు, రైతు లతో కలిసి కమిటీ నియమించి, మామిడి పంటకు అనుకూల మైన ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన మామిడి దిగుబడికి భూసారం పెంచేలా తీసుకోవలసిన చర్యలు, నాణ్యమైన మామిడి ఉత్పత్తి విధానాలపై రైతులకు అవగాహన కలిగించి, నూజివీడు మామిడికి పూర్వవైభవం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

మామిడి పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞులు రైతులకు ఉపయోగపడేలా మరిన్ని సూచనలు చేయవలసిన అవసరం ఉందన్నారు. మామిడి రైతుల ఆర్థికాభివృద్ధికి, పంటకు మెరు గైన రవాణా సౌకర్యాలు కల్పిస్తానని, నాణ్యమైన మామిడిని విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన "ఎయిర్ కార్గో" సేవలను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకమునకు పర్యావరణ అనుమతులు రావలసి ఉందని, వాటిని సాధించి త్వరలోనే ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను, ఫుడ్ పార్క్ ను నూజివీడు ప్రాంతంలో ఏర్పాటుచేసి, నూజివీడు ప్రాంతానికి బంగారు భవిష్యత్తును అందిస్తామని మంత్రి పార్థసారథి చెప్పారు. రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు, ప్రతీ ఇంటిలోనూ ఒక పారిశ్రామికవేత్తను రూపొందించేలా నూతర పారిశ్రామిక విధానాన్ని తీసుకువస్తామన్నారు.

వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ వేసవి వస్తుందంటే నూజివీడు మామిడి ఎప్పుడు వస్తుందా ప్రజలందరూ ఎదురుచూస్తూ ఉంటారని, నూజివీడు మామిడి కి క్రేజ్ అటువంటిదన్నారు. అటువంటి నూజివీడు మామిడి పంట నాణ్యతలో ఇటీవల కొంత తగ్గుదల వస్తున్న దన్నారు. నూజివీడు మామిడి పంటలో కార్బన్, రసాయనిక ఎరువుల వినియోగాన్ని నివారించి నాణ్యతను పెంచేలా రైతులలో అవగాహన పెంచుతామన్నారు. నూజివీడు మామిడి రైతుల కోసం మార్కెట్ యార్డులో 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.

కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ లావణ్యావేణి, ఈఈ శ్రీనివాసరావు, నూజివీడు ఆర్డీఓ ఎం. వాణి , ఉద్యానవన శాఖ అదనపు డైరెక్టర్ హరనాథరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, మామిడి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త సీతామహాలక్ష్మీ, ప్రభృతులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక ఘట్టానికి ఏడాది పూర్తి

వైసీపీ దుర్మార్గపు పాలనను అంతం చేయడానికి.. రాష్ట్ర యువతను తట్టి మేల్కొలిపి వారికి జరుగుతున్న నష్టంపై



అవగాహన కల్పించడానికి.. వైసీపీ రాబందుల చేతిలో నలిగిపోతున్న రాష్ట్ర ప్రజలకు ధైర్యం చెప్పడానికి యువనేత నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్ర పూర్తయ్యి నేటికి ఏడాది పూర్తయ్యింది. ఈ చారిత్రాత్మక ఘట్టంలో నేను కూడా భాగస్వామిని అయినందుకు గర్వపడుతున్నాను. ఎన్నో నిర్బంధాలు, దాడులు, కుట్రలను ఛేదించుకుంటూ సాగిన ఈ పాదయాత్ర ఆంధ్రరాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందనడంలో సందేహం లేదు. ఈ రాష్ట్రాన్ని దుర్మార్గుల చెరలో నుండి విడిపించేందుకు యువగళం పాదయాత్ర ఏవిధంగా దోహద పడిందో చెప్పడానికి నేనొక ప్రత్యక్ష సాక్షిని కావడం నా పూర్వజన్మ సుకృతం. రాక్షస పాలకులను ఊహకందని రీతిలో ఓడించడంలో యువగళం పాదయాత్ర కార్యక్రమానిది సింహభాగం. రాష్ట్ర భవిష్యత్తును కాపాడే ఉద్దేశంతో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు, అభినందనలు.

**- బాలాజీ నాయక్**
**టీడీపీ ఎస్టీ సెల్ సెక్రటరీ**

## కేంద్రం నుంచి చట్ట ప్రకారం రావాల్సిన నిధులు తెస్తున్నాం..

- శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా నేను, మా సహచర మంత్రులు ఎప్పటికప్పుడు కేంద్ర మంత్రులను కలిసి సమాఖ్య స్ఫూర్తిని గౌరవిస్తూ

చట్ట ప్రకారం మాకు రావాల్సిన నిధుల వాటా ఇంత ఉంది ఆ మేరకు నిధులు ఇవ్వాలని కోరుతున్నాం. ఆ మేరకు నిధులు తీసుకొస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలి పారు. బుధవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వివిధ పథకాల కింద రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలపై ప్రశ్నించగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం పది ఏళ్లలో సాధించిన దాని కంటే మా ప్రభుత్వం కేంద్రం నుంచి అధికంగా నిధులు సాధించిందని డిప్యూటీ సీఎం వివరించారు. గత పది సంవత్సరాలుగా కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన నిధులు, గత ఏడాది కాలంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన నిధుల వివరాలతో తాను సభకు వచ్చానని తెలిపారు. కేంద్రం రాష్ట్రానికి నేరుగా నిధులు కేటాయించదు.



ఆ ప్రభుత్వం నిర్దేశించుకున్న ప్రత్యేక పథకాల ద్వారా నిధులు కేటాయిస్తుందని వివరించారు. మా ప్రభుత్వం ప్రతి విషయంలోనూ పారదర్శకంగా ఉంటుంది, మేము ఏ వివరాలను దాచుకునే వాళ్ళం కాదని అన్నారు. కేంద్రం జీఎస్టీ బిల్లును తీసుకురాగా గత ప్రభుత్వం మద్దతునిచ్చిందని.. ఆ తర్వాత వారు బిజెపితో వైరం పెట్టుకున్నారని అన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునివ్వండి

- సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే చదలవాడ

**ఉండవల్లి, మహానాడు:**
అభివృద్ధిలో నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలనే కసితో పరుగులు పెడుతున్నానని, ప్రభుత్వం తరపున తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు విన్నవించారు. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో సీఎంని మర్యాద పూర్వకంగా కలిశారు. అభివృద్ధికి మీరు రోల్ మోడల్, అదే స్ఫూర్తితో నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నో వనరులున్న నరసరావుపేట నియోజకవర్గం గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబాటుకు గురైందని వివరించారు. అభివృద్ధికి పెద్దపీట వేసే మీ నాయకత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధికి దిక్సూ చిగా మార్చాలని భావిస్తున్నట్టు వివరించారు.






09
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 19, డిసెంబర్ 2024

## హరిహర వీరమల్లుకి డేట్లు కేటాయించారా?



హరిహర వీరమల్లు- షూటింగ్ పూర్తయిందా? ప్రస్తుతం పవన్ పూర్తిగా ఓజీ కే డేట్లు కేటాయించారా? అంటే అదిరిపోయే ట్విస్ట్ బయట పడింది. ఇంత వరకూ వీరమల్లు షూటింగ్ పూర్తవ్వలేదు అన్న విషయం బయటకు వచ్చింది. ఓ 20 రోజుల క్రితం పవన్ కళ్యాణ్ షూటింగ్ కి డేట్లు కేటాయించినట్లు...మరో నాలుగు రోజులు పవన్ సెట్స్ కి వస్తే ఆయన పార్ట్ సహా నెలాఖరుకు మొత్తం షూటింగ్ పూర్తవుతుందని అంతా భావించారు. కానీ టీమ్ వేసుకున్న ప్లానింగ్ ఏది జరగలేదని తాజాగా ప్రూవ్ అయింది. శంకర్ స్కెచ్ అంటే అది.. తాజాగా వీరమల్లుకు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ వచ్చింది. పవన్ కళ్యాణ్ ఈనెల 22, 23 తేదీల వరకూ షూట్ కి వస్తే అతడి పార్ట్ సహా షూటింగ్ మొత్తం పూర్తి చేయాలనుకున్నారుట. కానీ పవన్ కళ్యాణ్ రాజకీయ బిజీ షెడ్యూల్ కారణంగా షూట్ కి బ్రేక్ పడింది. మరి ఇప్పుడు పరిస్థితి ఏంటి? అంటే పవన్ కళ్యాణ్ ఇప్పటి నుంచైనా షూట్‌కి వస్తే గనుక ఈనెలఖరుకల్లా అతడి పోర్షన్ సహా షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని టీమ్ ప్లాన్ చేసుకుని రెడీగా ఉంది.

ఇదంతా జరగాలి అంటే? పవన్ కళ్యాణ్ ఉన్న పళంగా వీరమల్లు సెట్స్ కి వెళ్లాలి. పవన్ కళ్యాణ్ పెండింగ్ షూటింగ్ పూర్తి చేస్తే మిగతా పనులు చకచకా పూర్తి చేయాలని మేకర్స్ సిద్దంగా ఉన్నారు.షూటింగ్ పూర్తయిన వరకూ పోస్ట్ ప్రొడక్షన పనులు కూడా ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నారు. ఆ నమ్మకంతోనే మార్చిలో రిలీజ్ తేదీ ఇవ్వగలిగారు. కానీ పవన్ పెండింగ్ పూర్తి చేయడంలో జాప్యం వహించడంతో? వీరమల్లు టీమ్ లో ఇప్పుడు కంగారు మొదలైంది. ప్రకటించిన తేదికి రిలీజ్ చేయగలమా? లేదా? అన్న గుబులు కనిపిస్తుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ థాయ్‌లాండ్‌లో ఉన్నారు. అక్కడ ఓజీ షూటింగ్‌లో పాల్గొంటున్నారు.



### డిసెంబర్ 27న
## 'మ్యాక్స్'

**కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ కథానాయకుడిగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్ 'మ్యాక్స్'. వెర్సటైల్ ఆర్టిస్ట్ వరలక్ష్మీ శరత్ కుమార్, పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందిన టాలీవుడ్ నటుడు సునీల్ కీలక పాత్రల్లో నటించారు. వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ సంస్థలపై కోలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ కలైపులి ఎస్ థాను ఈ చిత్రాన్ని నిర్మించారు. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించారు. డిసెంబర్ 27న ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. యాక్షన్ థ్రిల్లర్ సినిమాగా తెరకెక్కిన 'మ్యాక్స్'లో అర్జున్ మహాక్షయ్ అనే పవర్ ఫుల్ పోలీస్ అధికారిగా కిచ్చా సుదీప్ కనిపించనున్నారు. ఆల్రెడీ విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది.**

## తెలుగు నేటివిటి కథ 'విడుదల-2'

### - నిర్మాత చింతపల్లి రామారావు

విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కలయికలో రూపొందిన 'విడుదల -1' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా విజయ్‌సేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'విడుదల-2'. డిసెంబరు 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.. ప్రముఖ నిర్మాత , శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు. ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు.



**విడుదల-2 చిత్రం ఎలా ఉండబోతుంది?**

పరిపాలకుల అహంకారానికి అణచివేయబడిన సామాన్యుల నుంచి ఉద్భవించిన ఒక అసామాన్యుడి వీర విప్లవ గాథే 'విడుదల-2'. మనతో మిళితమైన అంశాలతో కూడిన కథ.. ఇలాంటి కథలు మన నేటివిటికి సరిపోతుంది అని ఈ సినిమా తెలుగు హక్కులను దక్కించుకున్నాను. యదార్థ సంఘటనల ఆధారంగా తీసిన చిత్రమిది. అణగారిని వర్గాల నుంచి ఉద్భవించిన ఓ విప్లవ కెరటం అందరిని పెట్టుబడి దారి వ్యవస్థ నుంచి ఎలా బయటపడేలా చేశారు అనేది ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది.

**ఈ చిత్రం తెలుగు నేటివిటికి ఎలా సరిపోతుంది?**

ఈ చిత్రం తమిళంలో తీసిన తెలుగు నేటివిటి కథ. తెలుగు రాష్ట్రాల్లోని సమస్యలు, ఇక్కడ జరిగిన సంఘటనలు ఆధారంగా తీసిన చిత్రమిది. ఇది తమిళ దర్శకుడు తీసిన తెలుగు వారి కథ.

**విజయ్‌సేతుపతి పాత్ర ఎలా ఉండబోతుంది?**

నటుడిగా ఆయన గురించి ఎంత చెప్పిన తక్కువే.. ఈ చిత్రంలో పెరుమాళ్‌కు పాత్రకు ఆయన నూటికి నూరు శాతం సరిపోయాడు. నక్సలైట్ పాత్రలో విజయ్ సేతుపతి నటన, పాత్రలోని ఎమోషన్ ఆయన పండించిన విధానం అద్భుతం. నటుడిగా విజయ్ సేతుపతి ప్రేక్షకుల్లో ఎంతో మంచి గుర్తింపు ఉంది. ఈ చిత్రం ఆయన పేరు మరింత పెరుగుతుంది. ప్రజాసంక్షేమం కోసం కోరిన వ్యక్తి తమ వాళ్లను కుటుంబాన్ని కూడా వదిలి ఎలాంటి త్యాగాలు చేశాడు? అనేది ఎంతో ఎమోషనల్‌గా ఉంటుంది.

**ఇళయరాజా సంగీతం గురించి?**

ఈ చిత్రానికి ఆయన నేపథ్య సంగీతం ప్రాణంగా నిలుస్తుంది. ఈ చిత్రంలో ఆయన సంగీతంతో ప్రళయరాజాలా అనిపిస్తాడు.

**ఇంకా ఈ చిత్రంలో ప్రధాన హైలైట్స్ ఏమిటి?**

ఈ చిత్రంలో పీటర్ హెయిన్స్ ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్‌పై చూడని పోరాటాలు సమాకూర్చాడు, మంజు వారియర్ సహజ నటన ఈ చిత్రానికి ప్లస్ అవుతుంది. విజయ్, మంజు వారియర్ మధ్య ఎమోషన్స్ సీన్స్ అద్భుతంగా ఉంటాయి. ఆ సన్నివేశాలు అందర్ని కంటతడిపెట్టిస్తాయి.

**మీరు ఈ చిత్రాన్ని తీసుకోవడానికి మహారాజా చిత్రం సాధించిన విజయం కూడా కారణం అనుకోవచ్చా?**

మహారాజా చిత్రం విజయం సాధించడం కూడా ఒక కారణం. ఈ కథాంశం కూడా నాకు నచ్చడంతో ఈ సినిమా తీసుకున్నాను. సీక్వెల్స్‌కు హిట్స్ అవుతున్నాయి ఆ సెంటిమెంట్ కూడా ఉంది. ఆ కోవలోనే ఈ చిత్రం కూడా విజయం సాదిస్తుంది. అత్యధిక థియేటర్స్‌లో ఈ సినిమా విడుదల చేస్తున్నాం.

**విడుదల పార్ట్ వన్‌తో పొలిస్తే పార్ట్-2 ఎలా ఉంటుంది?**

పార్ట్ వన్ కేవలం పాత్రలు ఎస్టాబ్లిష్ మాత్రమే జరిగింది. కథ అంతా విడుదల-2లోనే ఉంటుంది పార్ట్ వన్‌కు పదిరెట్లు అద్భుతంగా ఈ సినిమా ఉంటుంది. ఈ చిత్రంలో ప్రతి ఫ్రేమ్‌లో విజయ్ సేతుపతి అత్యంత ఉన్నతమైన నటనను చూస్తారు. ఆయన ప్రతి ఫ్రేమ్‌లో ఉంటాడు.

## HIT: The 3rd Case ఎక్స్‌టెన్సివ్ కాశ్మీర్ షెడ్యూల్

నేచురల్ స్టార్ నాని తన HIT: The 3rd Caseలో మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్ లో కనిపిస్తున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమా పై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. నాని హిట్ ఆఫీసర్‌గా కనిపించనున్న ఈ చిత్రం క్రైమ్ థ్రిల్లర్‌గా ఉండనుంది. ఈ మూవీ న్యూ షూటింగ్ షెడ్యూల్ కాశ్మీర్‌లో ప్రారంభమైంది, ఇక్కడ టీం ఇతర కీలక సన్నివేశాలతో పాటు నాని, ఫైటర్స్ టీంతో కూడిన ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తుంది. ఇప్పటికే నిర్మాతలు సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేయడమతో ప్రొడక్షన్ పనులు సజావుగా సాగుతున్నాయి. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది. నాని క్యారెక్టర్ ఇటీవలి గ్లింప్స్‌లో చూపినట్లుగా, ఇంటెన్స్, ఫెరోషియస్‌గా ఉంటుంది. తన పాత్ర టఫ్, డైనమిక్ పర్సోనకి సరిపోయేలా నాని అద్భుతంగా మేక్ఓవర్ అయ్యారు. ఈ చిత్రంలో ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు.




## ఏప్రిల్ 10న 'జాక్- కొంచెం క్రాక్'

సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం మంచి ఫాంలో ఉన్నారు. డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ అంటూ యూత్, మాస్ ఆడియెన్స్‌లో క్రేజీ ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నారు. ఈయన కథాయకుడిగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న తాజా చిత్రం 'జాక్'. 'కొంచెం క్రాక్' అనేది ట్యాగ్ లైన్. శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్.ప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సిద్దు జొన్నలగడ్డ సరసన బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య నటిస్తున్నారు. కీలక పాత్రలో ప్రకాష్ రాజ్, నరేష్, బ్రహ్మాజీ వంటి వారు కనిపించనున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ 80 శాతం పైగానే పూర్తయ్యింది. శరవేగంగా షూటింగ్ చేస్తున్న చిత్రయూనిట్ తాజాగా ఓ అప్‌డేట్ ఇచ్చింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ఈ మూవీని గ్రాండ్‌గా విడుదల చేయబోతోన్నారు.



## కాశీ డివైన్ షూట్స్‌లో తండేల్

యువ సామ్రాట్ నాగ చైతన్య హైలీ యాంటిసిపేటెడ్ మూవీ తండేల్. చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ సాయి పల్లవి కథానాయికగా నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించారు, ఫస్ట్ సింగిల్ బుజ్జి తల్లి ఇప్పటికే 30 ఎమ్ం వ్యూస్ తో అన్ని మ్యూజిక్ చార్ట్‌లలో అగ్రస్థానంలో ఉంది. మూవీ సెకండ్ సింగిల్-శివశక్తిని డిసెంబర్ 22న కాశీలోని డివైన్ ఘాట్స్ లో లాంచ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. శ్రీకాకుళం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, పురాతన శ్రీ ముఖలింగం శివాలయాన్ని ప్రతిబింబించే ఈ పాట సంగీతపరంగా, విజువల్‌గా అద్భుతంగా వుండబోతోంది. పండుగను అత్యంత వైభవంగా జరుపుకునే అనుభూతిని అందిస్తామని మేకర్స్ వాగ్దానం చేశారు. ఈ జాతర పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. శివ శక్తికి సంబంధించిన పోస్టర్ నాగ చైతన్య, సాయి పల్లవి పవర్ ఫుల్ శివ శక్తి ఫోజ్ లో కనిపించడం ఆకట్టుకుంది. చుట్టూ పెద్ద సంఖ్యలో జనసమూహం, వారి సంప్రదాయ వస్త్రధారణ జాతర ఉత్సాహపూరిత వాతావరణం పాట యొక్క ఆధ్యాత్మిక ఇతివృత్తానికి జీవం పోస్తాయి. ఈ పాటను భారీ బడ్జెట్‌తో గ్రాండ్ స్కేల్ లో చిత్రీకరించారు, ఇది ఇప్పటివరకు నాగ చైతన్య కు మోస్ట్ ఎక్సపెన్సీవ్ ట్రాక్‌గా నిలిచింది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144